www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
23.06.2024
సంపుటి:2  సంచిక:249

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక



## హైదరాబాద్ తగ్గిన ఇండ్ల అమ్మకాలు
..మిగతా 3 లో



# ఆదాయం మొత్తం కేంద్రానికే..



- రాష్ట్రాలకు ఆదాయ వనరులు తగ్గుతున్నాయి
- రుణ పరిమితితో ఇబ్బందులు ఎదురవుతున్నాయి
- విభజన చట్టం ప్రకారం తెలంగాణకు 450 కోట్లు రావాల్సి ఉంది
- కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ కు డిప్యూటీ సీఎం భట్టి వినతి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
సెస్‌లు, సర్‌చార్జీల పేరుతో వసూలు చేసే ఆదాయం మొత్తం కేంద్ర ప్రభుత్వమే వాడుకుంటున్నదని, దీని ద్వారా రాష్ట్రాలకు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. కేంద్రానికి సమకూరుతున్న మొత్తం రెవెన్యూలో వీటి వాటా 10 శాతం దాటకుండా నిబంధన విధించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాలకు ఆదాయ వనరులు పడిపోతున్నాయని, స్వయం సమృద్ధి కోసం ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. సర్‌చార్జీలు, సెస్‌లలో రాష్ట్రాలకు వాటా ఇచ్చే వెసులుబాటు లేనందువల్ల ఆ మేరకు నష్టం జరుగతున్నదని పేర్కొన్నారు. ఇంకోవైపు రాష్ట్రాలు రిజర్వు బ్యాంకు ద్వారా ఒక ఆర్థిక సంవత్సరానికి తీసుకునే రుణాల పరిమితిని కేంద్ర బడ్జెట్ సమయంలోనే స్పష్టత ఇవ్వాలని కోరారు. ఇలా ముందే ఫిక్స్ చేయడం ద్వారా రాష్ట్రాలు వాటి అభివృద్ధి ప్రణాళికలకు ప్లాన్ చేసుకోవడం వీలవుతుందని సూచించారు.
కేంద్ర బడ్జెట్ రూపకల్పనకు ముందు అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో జరిగే సన్నాహక సమావేశానికి శనివారం హాజరైన సందర్భంగా డిప్యూటీ సీఎం పలు సూచనలు చేశారు. రాష్ట్రాల నుంచి వసూలవుతున్న పన్నుల్లో డివొల్యూషన్ పేరుతో తిరిగి రాష్ట్రాలకు ఇచ్చే వాటా విషయంలో ముందుగానే చెప్తున్నట్లుగా రుణాలకు సంబంధించి కూడా ఇదే విధానాన్ని అవలంబించడం ఉత్తమంగా ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కోసం రాష్ట్రాలకు ఇచ్చే నిధుల విషయంలో కాస్త వెసులుబాటు ఉండాలని సూచించిన డిప్యూటీ సీఎం.. జనాభా నిష్పత్తికి అనుగుణంగా కేటాయింపులు చేయాలని, ఆ ఫార్ములాపై ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. కేంద్ర పథకాలకు 202223 ఆర్థిక సంవత్సరంలో అన్ని రాష్ట్రాలకు కలిపి కేంద్రం నుంచి 4.60 లక్షల కోట్లు విడుదలైతే అందులో తెలంగాణకు రూ.6,577 కోట్లు మాత్రమే వచ్చిందని, ఇది 1.4% మాత్రమేనని వివరించారు.
దేశవ్యాప్తంగా నిరుద్యోగం, సామాజిక అసమానతలు పెరిగిపోతున్నాయని, అభివృద్ధికి ఈ రెండూ ప్రధాన సవాళ్ళుగా మారాయని డిప్యూటీ సీఎం వ్యాఖ్యానించారు. వీటిపై దృష్టి పెట్టి తగిన విధాన నిర్ణయాలు తీసుకోవడం తప్పనిసరి అని సూచించారు. ఆదాయ పంపిణీలో అసమానతలు తీవ్ర స్థాయిలో ఉన్నందున కేంద్ర బడ్జెట్ దీనిపై ఫోకస్ పెట్టాలన్నారు. నిరుద్యోగం పెరుగుతున్నందున తగిన ఉపాధి అవకాశాలు లభించేలా స్కిల్ ట్రెయినింగ్ కీలకంగా మారిందని, అందువల్లనే తెలంగాణ ప్రభుత్వం ఐటీఐ (ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్)లను అడ్వాన్స్‌డ్ ట్రెయినింగ్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేస్తున్నదని గుర్తుచేశారు. ఇది సానుకూల ఫలితాలను ఇస్తున్నందున కేంద్ర ప్రభుత్వం ఈ ప్రణాళికకు ప్రత్యేక సాయం పేరుతో నిధులను రాష్ట్రానికి ఇవ్వాలని కోరారు. అంతర్జాతీయ మార్కెట్ ఒడిదుడుకుల కారణంగా దేశంలో ద్రవ్యోల్బణం పెరిగిపోయిందని, దీనికి కేంద్ర బడ్జెట్‌లో పరిష్కారం కనిపించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం తెలంగాణకు ఒక్కో వెనకబడిన జిల్లాకు రూ. 50 కోట్ల చొప్పున తొమ్మిది

..మిగతా 2 లో



## భారత్‌కు బంగ్లాదేశ్ అతి పెద్ద అభివృద్ధి భాగస్వామి

- ఆ దేశంతో సంబంధాలకు అధిక ప్రాధాన్యం
- సైనిక సహకారం, ఆయుధాల ఉత్పత్తిపై విస్తృతంగా చర్చ
- మోదీతో బంగ్లా ప్రధాని ద్వైపాక్షిక చర్చలు

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**
సమగ్ర ఆర్థిక భాగస్వామ్యం ఒప్పందం దిశగా చర్చలు ప్రారంభించాలని నిర్ణయించినట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాతో ద్వైపాక్షిక చర్చల అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అన్ని రంగాల్లో సంబంధాలను మరింత విస్తరించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని నిశ్చయించినట్లు వెల్లడించారు. భారత్‌కు బంగ్లాదేశ్ అతిపెద్ద అభివృద్ధి

..మిగతా 2 లో



## చంద్రబాబుతో పోటీ పడే చాన్స్ వచ్చింది

- ఆయన 18 గంటలు.. నేను 12 గంటలు పనిచేస్తా
- నాతో పాటూ అధికారులు కూడా పనిచేయాలి
- అభివృద్ధిలో తెలుగు రాష్ట్రాలు పోటీ పడాలి :సీఎం రేవంత్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
బసవతారకం ఆసుపత్రి లక్షలాది మందికి సేవలందిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆసుపత్రి వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిస్వార్థంగా పేదలకు సేవలందించేందుకు ఆసుపత్రిని నిర్మించారని చెప్పారు. "ఏపీ సీఎం చంద్రబాబుతో అభివృద్ధిలో పోటీపడే అవకాశం నాకు వచ్చింది. ఆయన 18 గంటలు పనిచేసి.. నేను 12 గంటలు పని చేస్తే సరిపోదు. తెలంగాణ రాష్ట్ర నేతలు, అధికారులు

..మిగతా 2 లో

## పోలీసులపై రాళ్లదాడి

- మియాపూర్ 100, 101 సర్వే నంబర్ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న పేదలు
- ఖాళీ చేయించేందుకు అక్కడికి వెళ్లిన పోలీసులు .. పోలీసులపై దాడి
- గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇస్తానని ఇవ్వలేదంటున్న పేదలు



..మిగతా 2 లో

## మా సమస్యలు పరిష్కరించండి

- కండ్లకు గంతలు కట్టకొని జూనియర్ డాక్టర్ల నిరసన
- ఉస్మానియా ఆస్పత్రి భవనం ఎప్పుడు తెరుస్తారంటూ ప్రశ్న
- డాక్టర్లపై దాడులు ఆపాలని డిమాండ్



..మిగతా 2 లో



## సింగరేణి విషయంలో కేంద్రం తప్పేంటి?

- ఎన్డీఏ సర్కారును విమర్శిస్తే ఊరుకోను
- సింగరేణి కార్మికులకు అండగా ఉంటాం
- ఆ సంస్థకు కేటీఆర్, కేసీఆర్ చేసిందేంటి?
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** కేంద్రమంత్రిగా సింగరేణికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. "సింగరేణి కార్మికులకు అన్ని రకాలుగా అండగా ఉంటా. సింగరేణిని రక్షించాల్సిన బాధ్యత 49 శాతం వాటా

..మిగతా 2 లో



## చెంచు మహిళపై దాష్టీకం

- చెంచు మహిళపై దాష్టీకం
- నిందితులను వదిలేది లేదు
- చికిత్స పొందుతున్న బాధిత మహిళను పరామర్శించారు.
- తక్షణ సహాయంగా 2 లక్షలు
- మంత్రి జూపల్లి కృష్ణారావు
- బాధిత కుటుంబానికి అండగా ఉంటాం
- మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్,సబితా ఇంద్రారెడ్డిలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ తాలూకా మొలచింతలపల్లిలో ఆదివాసీ కుటుంబంపై పాశవిక దాడిపై మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడికి పాల్పడిన నిందితులు ఎంతటివారైనా వదిలిపెట్టమని హెచ్చరించారు. నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత మహిళను ఆయన పరామర్శించారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. బాధితురాలిని, ఆమె భర్తను జరిగిన ఘటనపై

..మిగతా 2 లో

## కేసీఆర్ ఇంటికి ఈడీ రాక తప్పదు



- అన్ని వేళ్లు ఆయన వైపే చూపిస్తున్నాయి
- గొర్రెల స్కాం, ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ పేరే చెబుతున్నారు
- బీఆర్ఎస్ ఇప్పుడు టైటానిక్ షిప్
- ఆ పార్టీకి కంపల్సరీ రిటైర్మెంట్ స్కీం ఖాయం
- హరీష్ రావు, కేసీఆర్ ఎవరు వచ్చినా బీజేపీలోకి స్వాగతిస్తా
- కొత్తగా వచ్చిన నేతలకు పదవి రాదనేది లేదు
- స్థాయిని బట్టి అధిష్టానం పదవి ఇస్తుంది
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటికి ఈడీ రాక తప్పదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గొర్రెల స్కాం, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో ఇరుక్కున్న అధికారులంతా కేసీఆర్ పేరే చెబుతున్నారన్నారు. దీంతో అన్ని వేళ్ళు ఆయనవైపే చూపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ లో శనివారం నిర్వహించిన మీట్ ది ప్రెస్ లో రఘునందన్ రావు ఈ వ్యాఖ్యలు చేశారు. ములుగు మండలం క్షీర సాగర్ గ్రామంలో 80 మంది దళితుల భూములు అక్రమంగా వెంకట్రాంరెడ్డి లాక్కున్నారని ఆరోపణలు చేశారు. క్షీర సాగర్ నుంచే పని మొదలుపెడతామని, దళితుల భూములు వారికి అప్పగించేందుకు కృషి చేస్తానన్నారు. ఐటీఐఆర్ ప్రాజెక్టు గైడ్ లైన్స్ అన్ని అమలుచేసినట్లు ఆయన చెప్పారు. ఐటీఐఆర్ ప్రాజెక్ట్ టెక్నికల్ గా మాత్రమే రద్దయినట్లు పేర్కొన్నారు. ఐటీఐఆర్ గురించి తెలిస్తే జగ్గారెడ్డితో చర్చకు సిద్ధమని రఘునందన్ రావు సవాల్ విసిరారు. జగ్గారెడ్డి తల్లి పాలు తాగి రొమ్ము గుద్దినట్లు ఉందని విమర్శలు చేశారు. జగ్గారెడ్డి పెరిగింది ఆర్ఎస్ఎస్ లోనని, ఆయన మొదట గెలిచింది బీజేపీ నుంచేనని పేర్కొన్నారు. నీట్ పరీక్షపై ప్రతిపక్షాలు బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నాయని

..మిగతా 2 లో



# భారత్‌కు బంగ్లాదేశ్ అతిపెద్ద అభివృద్ధి భాగస్వామి

మొదటిపేజీ తరువాయి

భాగస్వామి అని పేర్కొన్న ప్రధాని, ఆ దేశంతో సంబంధాలకు అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. సైనిక సహకారం, ఆయుధాల ఉత్పత్తి, భద్రతాదళాల ఆధునికీకరణపై విస్తృతంగా చర్చించినట్లు ప్రధాని మోదీ చెప్పారు. భారత్. తమకు నమ్మకమైన మిత్రదేశమని బంగ్లా ప్రధాని షేక్ హసీనా అన్నారు. 1971లో స్వాతంత్ర్య సమరంలో భారత్‌తో ఏర్పడిన సంబంధాలకు తాము విలువనిస్తామని పేర్కొన్నారు. రైల్వేల అనుసంధానం, డిజిటల్, మారిటైమ్ రంగాల్లో సహకారం మరింత విస్తరించే దిశగా భారత్‌బంగ్లాదేశ్ ఒప్పందాలు చేసుకున్నాయి. హరిత భాగస్వామంపైనా ఒప్పందాలు చేసుకున్నాయి.2019 నుంచి భారత్ బంగ్లా ప్రధానులు ఇప్పటికే పదిసార్లు కలుసుకున్నారని, ఈ చర్చలు ద్వైపాక్షిక సంబంధాల్లో అపూర్వమైన మార్పులకు దారి చూపాయని రణధీర్ జైస్వాల్ పోస్ట్ చేశారు. వాణిజ్యం, కనెక్టివిటీ, ఇంధన రంగాలతో సహా ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై మోదీహసీనా కీలక చర్చలు జరిపారని రణధీర్ వివరించారు. షేక్ హసీనా, ప్రధాని మోదీ చర్చలు భారత్‌బంగ్లా సంబంధాలకు కొత్త ఊపు తెస్తాయని తెలిపారు. తన పర్యటన రెండు దేశాల మధ్య సన్నిహిత, స్థిరమైన సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని హసీనా అన్నారు.

**హసీనాకు ఘన స్వాగతం**

భారత పర్యటనకు వచ్చిన బంగ్లా ప్రధాని షేక్ హసీనాకు ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో శనివారం ఉదయం రాష్ట్రపతి భవన్‌లో లాంఛనప్రాయ స్వాగతం లభించింది. విదేశాంగ మంత్రి జైశంకర్, కేంద్ర మంత్రి జేపీ నడ్డా, జితేంద్ర సింగ్, కీర్తి వర్ధన్ సింగ్ బంగ్లా ప్రధానికి స్వాగతం పలికారు. త్రివిధ దళాల నుంచి బంగ్లా ప్రధాని షేక్ హసీనా గౌరవ వందనం స్వీకరించారు. రాజ్‌ఘాట్‌లో మహాత్మా గాంధీకి షేక్ హసీనా నివాళులర్పించారు. జూన్ 9న ప్రధాని మోదీ సహా కేంద్రమంత్రి మండలి ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ఏడుగురు విదేశీ అగ్ర నేతల్లో హసీనా కూడా ఉన్నారు.



# చంద్రబాబుతో పోటీ పడే చాన్స్ వచ్చింది

మొదటిపేజీ తరువాయి

కూడా 18 గంటలు పని చేయాల్సిందే. అభివృద్ధిలో తెలుగు రాష్ట్రాలు పోటీ పడాలి.. ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలి. హెల్త్ టూరిజం హబ్ ఏర్పాటు చేయాలని చూస్తున్నాం'' అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

**ఆసుపత్రి సేవలను మరింత విస్తరించాలి: నందమూరి బాలకృష్ణ**

క్యాన్సర్ మహమ్మారి ప్రజలను పట్టి పీడిస్తోందని బసవతారకం ఆసుపత్రి ఛైర్మన్, మేనేజింగ్ ట్రస్టీ నందమూరి బాలకృష్ణ అన్నారు. ఆసుపత్రి సేవల విస్తరణ కోసం సీఎం రేవంత్‌రెడ్డి సహకారం కోరగానే అంగీకరించారని చెప్పారు. దాతల సహకారంతో ఆసుపత్రి ఈ స్థాయికి చేరుకుందని తెలిపారు. సేవలను మరింత విస్తరించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, డా.నోరి దత్తాత్రేయుడు పాల్గొన్నారు.



# స్పీకర్ పోస్టు మాకేం వద్దు.. నిధులివ్వండి చాలు

- **ఇప్పటికే రాష్ట్రం ఆర్థికంగా కుదైలేపోయింది**
- **ఏపీ ప్రజలు కూటమిని నమ్మి పవర్ ఇచ్చారు**
- **అమిత్ షాకు చంద్రబాబు స్పష్టీకరణ**
- **సభాపతి పోస్ట్ విషయంలో బాబును సంప్రదించిన షా**

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:** టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ స్పీకర్ విషయంలో ఢిల్లీలో పెద్ద హడావుడే నడుస్తున్న సంగతి తెలిసిందే. అయితే.. లోక్ సభ స్పీకర్ ఎన్నిక సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా నుంచి చంద్రబాబుకు ఫోన్ వచ్చింది. ఆ ఫోన్ సారాంశాన్ని ఈ సమావేశంలో భాగంగా సీఎం పంచుకున్నారు. ‘ స్పీకర్ ఎన్నికపై అమిత్ షా.. నాకు ఫోన్ చేశారు. టీడీపీకి అవసరం లేదని చెప్పేశాను. రాష్ట్రానికి నిధులు మాత్రమే కావాలని చెప్పాను. రాష్ట్రం ఆర్థికంగా దెబ్బతింది.. ఆదుకోవాలని కోరాను. ఏపీ ప్రజలు కూటమిని నమ్మి అధికారం ఇచ్చారు’ అని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ‘మనం పదవులు కోసం అడిగితే రాష్ట్ర ప్రయోజనాల దెబ్బతింటాయి. మనకు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం. ఎంపీలకు ఒక్కొకరికి మూడు శాఖలు కేటాయిస్తాను. మీరు ఆయా శాఖల్లో నిధులు, పథకాలను రాష్ట్రానికి తీసుకొని రావాలి. శాఖలు కేటాయించిన ఎంపీలు, రాష్ట్రంలోని సంబధిత మంత్రులతో మాట్లాడుకుని సమన్వయం చేసుకోవాలి. లోక్‌సభలో టీడీపీకి 16 మంది ఎంపీల బలం ఉన్నందున రాష్ట్రానికి ఎక్కువ నిధులు వచ్చేలా కృషి చేయాలి. రాష్ట్ర ప్రయోజనాలే ప్రతీ ఎంపీ ప్రథమ కర్తవ్యం కావాలి’ అని చంద్రబాబు సూచించారు. మరీ ముఖ్యంగా.. పోలవరం, అమరావతి గురించి సమావేశంలో పదే పదే చంద్రబాబు ప్రస్తావించారు. వీటి నిర్మాణం కోసం వేగంగా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు సూచించారు. ఈ మధ్యనే AP అంటే.. అమరావతి, పోలవరం అని చంద్రబాబు స్వయంగా చెప్పిన సంగతి తెలిసిందే. అందుకే.. రాష్ట్రానికి ఈ రెండే ముఖ్యమని తొలి ప్రాధాన్యత వీటికే ఇస్తున్నారు.

**అరుదైన అవకాశం..!**

ఇదే సమావేశంలో ..టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేతగా లావు శ్రీకృష్ణ దేవరాయలును చంద్రబాబు ఎంపిక చేశారు. ఇక డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా నంద్యాల నుంచి తొలిసారి ఎంపీగా గెలిచిన బైరెడ్డి శబరికి అవకాశం కల్పించారు. కోశాధికారిగా దగ్గుమల్ల ప్రసాద్‌ను నియమించడం జరిగింది. శనివారం నాడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో చంద్రబాబు అధ్యక్షతన పార్లమెంటరీ సమావేశం జరిగింది. సుమారు రెండు గంటలసేపు కొనసాగిన ఈ సమావేశంలో.. మంత్రి నారా లోకేష్ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్లమెంటరీ పార్టీ నేత, డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌ను ఎన్నుకోవడం జరిగింది. ఈ నెల 24 నుంచి ప్రారంభమయ్యే లోక్‌సభ సమావేశాల్లో అనుసరించాల్సిన వైఖరి, లేవనెత్తాల్సిన అంశాలపై లోతుగా చర్చించడం జరిగింది.

# పోలీసులపై రాళ్లదాడి

- **మియాపూర్ 100, 101 సర్వే నంబర్ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న పేదలు**
- **ఖాళీ చేయించేందుకు అక్కడికి వెళ్లిన పోలీసులు .. పోలీసులపై దాడి**
- **గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇస్తానని ఇవ్వలేదంటున్న పేదలు**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** హైదరాబాద్ లోని మియాపూర్ దీప్తిశ్రీ నగర్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. దీప్తిశ్రీనగర్ సర్వే నంబర్ 100,101 లో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలంలో నిరుపేదలు వందలాదిగా గుడిసెలు వేసుకున్నారు. ఆ గుడిసెలు ఖాళీ చేయించేందుకు పోలీసులు వెళ్లడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గుడిసెలను ఖాళీ చేసేందుకు అక్కడి ప్రజలు నిరాకరించారు. ఇక్కడి నుంచి వెళితే మాకు నీడ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని నమ్మించి మోసం చేసిందని వాపోయారు. కనీసం ఈ ప్రభుత్వమైనా స్పందించి తమకు అక్కడే పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**ప్రచారంతో భారీగా తరలివచ్చిన జనం**

అనుమతి లేకుండా ఏర్పాటు చేసుకున్న గుడిసెలు తొలగించి.. ఖాళీ చేయించేందుకు అధికారులు, పోలీసులు ప్రయత్నించగా అక్కడ ఉద్రిక్తత నెలకొంది. శేరి లింగంపల్లి మండలం మియాపూర్ పరిధిలో హెచ్ఎండీఏ భూమి ఉంది. ఇక్కడ ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇస్తున్నారనే ప్రచారంతో రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. ఇక్కడ దాదాపు రెండు వేల మంది వరకు గుడిసెలు వేసుకుని మూడు నాలుగు రోజులుగా అక్కడే నివాసం ఉంటున్నారు. శనివారం ఉదయం హెచ్ఎండీఏ అధికారులు మియాపూర్ పోలీసులతో కలిసి వారిని ఖాళీ చేయించేందుకని వెళ్లారు. ముందుగా అక్కడి ప్రజలతో మాట్లాడేందుకు అధికారులు ప్రయత్నించారు. ప్రభుత్వాలు ఇళ్లు ఇస్తామని హామీలు ఇస్తున్నాయి, కానీ అమలు చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**స్థలాలు ఇచ్చే వరకు కదిలేదే లేదు**

తమకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు అక్కడి నుంచి కదిలేది లేదని బైఠాయించారు. సాయంత్రం వరకు హెచ్ఎండీఏ అధికారులు, పోలీసులు అక్కడే ఉండి పరిస్థితిని సమీక్షించారు. మియాపూర్ఏసీపీ నర్సింహారావు వెళ్లి గుడిసెలు వేసిన వారితో మాట్లాడే ప్రయత్నం చేశారు. ఆ స్థలంపై సుప్రీం కోర్టులో కేసు నడుస్తుందన్నారు. ప్రస్తుతం ఇది హెచ్ఎండీఏ అధీనంలో ఉందని వారికి వివరించారు. స్థలం ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే తమపై కేసులు నమోదు చేయాల్సి వస్తుందని వారిని హెచ్చరించారు. అయినా అక్రమణదారులు తగ్గకుండా స్థలాలు ఇచ్చేవరకు వెళ్లేది లేదని భీష్మించుకుని కూర్చున్నారు. దీంతో పోలీసులు వారిని చెదరగొట్టే ప్రయత్నం చేశారు.

**పోలీసులపై రాళ్లు పరిస్థితి ఉద్రిక్తం**

గుడిసెలు ఖాళీ చేయించేందుకు వచ్చిన పోలీసులు, అధికారులతో వాగ్వాదానికి దిగి వారిపై రాళ్లు రువ్వారు. దీంతో ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత నెలకొంది. తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని శుక్రవారం వందలాది మంది మహిళలు శేరిలింగంపల్లి తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. దీప్తిశ్రీ నగర్ నుంచి తహసీల్దార్ ఆఫీసు వరకు భారీ ర్యాలీగా తీశారు. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం అనుకున్న స్థాయిలో విజయవంతం కాకపోవటంతో నగర శివార్లలో చాలా చోట్ల పేదలు గుడిసెల్లోనే నివసిస్తున్నారు. మరి, ప్రస్తుత ప్రభుత్వం ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తుందో చూడాలి మరి.



# మా సమస్యలు పరిష్కరించండి

- **కండ్లకు గంతలు కట్టకొని జూనియర్ డాక్టర్ల నిరసన**
- **ఉస్మానియా ఆస్పత్రి భవనం ఎప్పుడు తెరుస్తారంటూ ప్రశ్న**
- **డాక్టర్లపై దాడులు ఆపాలని డిమాండ్**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



పెండింగ్‌లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా మెడికల్ కళాశాల జూనియర్ డాక్టర్లు నిరసన తెలిపారు. ఉపకార వేతనం కోసం జూనియర్ డాక్టర్ల నిరసన నాలుగో రోజుకు చేరుకుంది. ఇవాళ కళ్లకు గంతలు కట్టుకొని జూనియర్ డాక్టర్ల నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా జూనియర్ డాక్టర్ల సంఘం అధ్యక్షుడు దీపాంకర్ మాట్లాడుతూ.. అధికారుల చుట్టూ తిరగకుండా ప్రతి నెలా సకాలంలో స్టైఫండ్ ఇవ్వాలని ఎప్పటి నుంచో కోరుతున్నామని అన్నారు. కానీ, ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఉస్మానియా అసుపత్రి భవనం మూసివేసి నాలుగేళ్లు అయ్యిందని, పక్కనే ఉన్న మరో భవనంలోకి ఆసుపత్రిని మార్చినట్లు గుర్తుచేశారు. అయితే, విపరీతమైన రద్దీ కారణంగా ఇన్‌ఫెక్షన్ల శాతం పెరుగుతోందన్నారు. ఉస్మానియా కొత్త బిల్డింగ్ కట్టాలని డిమాండ్ చేశారు. డాక్టర్లపై దాడులను ఆపాలన్నారు. సూపర్ స్పెషాలిటీ సీనియర్ రెసిడెంట్లకు సవరించిన గౌరవ వేతనం నోటిఫికేషన్, వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో భద్రతా సమస్యలు పరిష్కారం, తగిన మౌలిక సదుపాయాల కల్పనకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లపై హామీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోతే 24 నుంచి సమ్మెను ప్రారంభించి నిరవధికంగా కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ క్రమంలోనే గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించారు.

# కేసీఆర్ ఇంటికి ఈడీ రాక తప్పదు

మొదటిపేజీ తరువాయి



ధ్వజమెత్తారు. కోర్టు ముందు కేంద్ర ప్రభుత్వం అన్ని వివరాలు ఉంచబోతోందని రఘునందన్ రావు తెలిపారు. మెదక్ కు ఇందిరమ్మ రాకముందే బీహెచ్ఈఎల్, ఇక్రిశాట్ వచ్చాయని, సమ్మిళితంగా మెదక్ ను డెవలప్ చేస్తామన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని తిరిగి తెరిపిస్తామని రఘునందన్ రావు హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ టైటానిక్ షిప్ లా మునిగిపోతుందని రఘునందన్ రావు విమర్శలు చేశారు. ఆ పార్టీ గురించి చరిత్రలో రాసుకోవాల్సిందేనని ఎద్దేవాచేశారు. బీఆర్ఎస్ కు సీఎస్ఆర్(కంపల్సరీ రిటైర్మెంట్ స్కీం) ఖాయమని పేర్కొన్నారు. హరీష్ రావు, కేసీఆర్ ఎవరు వచ్చినా బీజేపీలోకి స్వాగతిస్తానని వ్యాఖ్యానించారు. బయ్యారం, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి ఫిజిబులిటీ, పాజిబులిటీ లేదని ఎక్స్ పర్ట్ కమిటీ స్పష్టం చేసిందని ఆయన తెలిపారు.

పార్టీ రాష్ట్ర కొత్త అధ్యక్షుడిని నియమిస్తారనే ప్రచారంపై రఘునందన్ రావు స్పందించారు. కండువా కప్పుకున్న రోజు నుంచే పార్టీ కార్యకర్త అవుతారన్నారు. కొత్తగా వచ్చిన నేతలకు పదవి రాదనేది ఏమీ లేదన్నారు. హిమంత బిశ్వ శర్మకు సీఎం పదవి వచ్చిందన్నారు. కొత్త, పాత అనేది ఏమీలేదన్నారు. పార్టీలో చేరినప్పటి నుంచి సామర్థ్యాన్ని, స్థాయిని బట్టి అధిష్టానం పదవులు ఇస్తారని ఆయన తెలిపారు. పార్టీ అధిష్టానం ఆదేశాలను తప్పకుండా పాటిస్తానని ఆయన తెలిపారు. క్రమశిక్షణ గల కార్యకర్తగా పని చేస్తానన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా అభిప్రాయాలు చెప్పవచ్చని, రాజాసింగ్ తన అభిప్రాయం చెప్పారని రఘునందన్ రావు వ్యాఖ్యానించారు.

# చెంచు మహిళపై దాష్టీకం

మొదటిపేజీ తరువాయి

వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమెకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నిందితులను చట్టపరంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి పాశవిక చర్యలు జరగడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సాయంతో పాటు ప్రభుత్వపరంగా వ్యవసాయం చేసుకోవడానికి కొంత భూమిని అందిస్తామని హామీ ఇచ్చారు. బాధిత పిల్లలకు ప్రభుత్వపరంగా విద్యను అందించే విధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**దుండగులను కఠినంగా శిక్షించాలి**

- **బాధిత కుటుంబానికి అండగా ఉంటాం**
- **మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్,సబితా ఇంద్రారెడ్డిలు**

నాగర్ కర్నూల్ జిల్లాలో గిరిజన ఆదివాసి మహిళను దారుణంగా హింసించిన దుండగులను కఠినంగా శిక్షించాలని మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, సబితా ఇంద్రారెడ్డిలు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని వారు పరామర్శించారు.జరిగిన సంఘటన గురించి ఆమె భర్తను అడిగి వివరాలను తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని అభయమిచ్చారు. నాయకులు, గ్రామస్తులు తమ పేర్లు బయట పెట్టవద్దని భయపెడుతున్నారని ఆమె భర్త మొరపెట్టుకున్నాడు. ఇరువురు నేతలు బాధితురాలికి అందుతున్న వైద్య చికిత్సపై ఆరా తీశారు. అనంతరం ఆ కుటుంబానికి రూ.1.25లక్షలను సబిత, సత్యవతి రాథోడ్లు అందించారు. సభ్య సమాజం సిగ్గుపడేలా ఇంతటి దారుణానికి ఒడిగట్టిన దుండగులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఇరువురు నేతలు డిమాండ్ చేశారు.

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి గ్రామానికి చెందిన చెంచు మహిళ ఈశ్వరమ్మఈదన్న దంపతులు. కొల్లాపూర్లోని ఓ వ్యక్తి వద్ద రూ.30 వేలు తీసుకుని కూలీ పనికి కుదిరారు. వారు పని సక్రమంగా చేయడం లేదంటూ ఆ యజమాని ఇబ్బందులు పెట్టేవాడు. అతని బాధను తట్టుకోలేని దంపతులు తమ సొంత భూమిని కౌలుకు తీసుకున్న బండి వెంకటేశ్ అనే వ్యక్తి వద్ద నుంచి రూ.30 వేలను తీసుకొని కొల్లాపూర్కు చెందిన వ్యక్తికి చెల్లించారు. ఈ క్రమంలో ఈశ్వరమ్మ, ఈదన్నలను వారి సొంత పొలంలోనే వెంకటేశ్ వారిని కూలీ పనికి పెట్టుకున్నాడు. వారికి కూలీ డబ్బులు చెల్లించకుండానే వెట్టిచాకిరి చేయించుకునేవాడు. చేయకపోతే ఇబ్బందులు పెట్టేవాళ్లు. వారు అక్రమంగా నడిపే ఇసుక ఫిల్టర్ కేంద్రంలో పనికి పంపేవాడు. ఆమెతో గంటలోనే ట్రాక్టర్ లోడ్ ఇసుకను నింపాలని ఆదేశించేవాడు. ఒకవేళ అలా చేయకపోతే దుర్భాషలాడుతూ భౌతిక దాడులకు పాల్పడేవాడు. వాటిని తట్టుకోలేని బాధిత మహిళ తన భర్తతో గొడవపడి పుట్టింటికి చుక్కాయిపల్లికి వెళ్లిపోయింది.

# ఆదాయం మొత్తం కేంద్రానికే..

మొదటిపేజీ తరువాయి



జిల్లాలకు రూ.450 కోట్లు రావాల్సి ఉన్నదని, మూడేండ్లుగా కేంద్రం నుంచి విడుదల కాలేదని, వెంటనే రూ. 2,250 కోట్లను రిలీజ్ చేయాలని నిర్మలా సీతారామన్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. రాష్ట్రం ఏర్పడిన కొత్తలో కేంద్ర సంక్షేమ పథకాల కింద తెలంగాణకు రావాల్సిన రూ. 495 కోట్లు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్ళిపోయాయని, వీటిని సెటిల్ చేస్తామంటూ గతంలోనే కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ హామీ ఇచ్చినా ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉండిపోయిందని, వెంటనే దీన్ని ఫైనల్ చేయాలని కోరారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కేంద్రం నుంచి వస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలకు వాడుకునే వెసులుబాటు ఉండాలని, ఈ రెండూ సంపద సృష్టి, అభివృద్ధికే దోహదపడుతున్నాయని గుర్తుచేశారు.రాష్ట్ర ప్రభుత్వం మూసి నది అభివృద్ధి కోసం ప్రత్యేకంగా రివర్ డెవలప్‌మెంట్ ఫ్రంట్ యాక్టివిటీస్‌ను ముమ్మరం చేసినందున దీనికి అవసరమైన నిధులను స్పెషల్ అసిస్టెన్స్‌గా భావించి కేంద్రం ఇవ్వాలని డిప్యూటీ సీఎం కోరారు. హైదరాబాద్ గ్లోబల్ సిటీగా ఆవిష్కృతమవుతున్నందున కేంద్రం నుంచి కూడా ఇతోధిక సాయం అందాలన్నారు. రుణమాఫీకి అవసరమైన నిధుల సమీకరణపై పాత్రికేయులు అడిగిన సందేహాలకు డిప్యూటీ సీఎం బదులిస్తూ, రాష్ట్ర ప్రభుత్వమే అంతర్గతంగా వనరులను సమీకరించుకుంటున్నదన్నారు. హామీ ఇచ్చిన ప్రకారం రుణమాఫీ షెడ్యూల్ టైమ్‌కే అమలవుతుందన్నారు.

బొగ్గు గనులు, బ్లాకుల వేలాన్ని ప్రస్తావిస్తూ, బీఆర్ఎస్ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని, వారి ప్రభుత్వ హయాంలోనే రెండు బ్లాకులు ప్రైవేటుపరం అయ్యాయని, కేంద్రం ఈ చట్టాన్ని తీసుకురావడానికి ఆ పార్టీ ఎమ్మెల్యేలే సంపూర్ణ మద్దతు ఇచ్చారని గుర్తుచేశారు. బొగ్గు బ్లాకుల వేలంలో సింగరేణి పాల్గొనకూడదని అప్పటి సీఎంగా ఉన్న కేసీఆర్ తీసుకున్న నిర్ణయంతో సత్తుపల్లి, కొయ్యలగూడెం బ్లాకులు ప్రైవేటు సంస్థకు దక్కాయన్నారు. సింగరేణికి నష్టం జరిగేలా, సన్నిహతంగా ఉండే రెండు ప్రైవేటు కంపెనీలకు మేలు జరిగేలా కేసీఆర్ వ్యవహరించారని ఆరోపించారు.

# సింగరేణి విషయంలో కేంద్రం తప్పేంటి?

మొదటిపేజీ తరువాయి



ఉన్న కేంద్రంపై కూడా ఉంది. ఆ సంస్థకు లాభం చేకూర్చే పని కేసీఆర్, కేటీఆర్, భారాస ప్రభుత్వం ఏనాడూ చేయలేదు. ఉద్యోగులకు, కార్మికులకు సొంత ఇంటి పథకం అంటూ మభ్యపెట్టారు. వైద్య సదుపాయం, కాంట్రాక్ట్ కార్మికుల రైగ్యులరైజ్, కోల్ ఇండియా కార్మికుల తరహా జీతాలు వంటి హామీలన్నీ తుంగలో తొక్కారు. తెలంగాణ బిడ్డగా సింగరేణి ప్రయోజనాలే నాకు ముఖ్యం. వేర్వేరు రాష్ట్రాల్లో ఏ ప్రభుత్వం ఉన్నా సరే సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతా.

రానున్న రోజుల్లో మనం కూడా ఆత్మనిర్భర్‌ను స్ఫూర్తిగా తీసుకొని సొంత కాళ్లపై నిలబడాలి. దేశంలో బొగ్గు ఉత్పత్తి మరింత పెరగాల్సి ఉంది. ఆ దిశగా నరేంద్రమోదీ ప్రభుత్వం పనిచేస్తోంది. అభివృద్ధికి అడ్డుపడొద్దని ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేస్తున్నా. త్వరలోనే సింగరేణికి సంబంధించిన అన్ని అంశాలపై సమీక్ష నిర్వహిస్తా. కోల్ ఇండియా కూడా వేలంలో పాల్గొంటోంది. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం చట్టం చేశాం. రాష్ట్రంలోని బొగ్గు గనులకు వేలం వేసుకోవాలని కేంద్రం ఎన్నోసార్లు చెప్పినప్పటికీ పట్టించుకోలేదు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రూ.2వేల కోట్ల ఆదాయం కోల్పోయాం. చట్టంతో మాకేం సంబంధం అని ఇవాళ భారాస నేతలు మాట్లాడుతున్నారు. చట్టం చేసిన సమయంలో వారు సభలోనే ఉన్నారు. దానికి మద్దతు ప్రకటించారు. సింగరేణి విషయంలో ప్రశ్నిస్తున్న నేతలు మైన్స్ వేలంలో ఎందుకు పాల్గొనలేదో సమాధానం చెప్పాలి. ఐరన్ వోర్, సున్నపురాయి గనులకు వేలం వేయకుండా నిర్లక్ష్యం చేశారు. ఓడిపోయామనే బాధలో కేటీఆర్ ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. ఆయన వ్యాఖ్యలపై జాలి చూపించాలి'' అని కిషన్‌రెడ్డి అన్నారు.

# నేడు జరగాల్సిన నీట్ పీజీ ప్రవేశ పరీక్ష వాయిదా

- **NTA డైరెక్టర్ జనరల్ పై వేటు**
- **కొత్త తేదీని త్వరలోనే ప్రకటిస్తాం**




**విశాలభారతి,నేషనల్ బ్యూరో:** దేశవ్యాప్తంగా జూన్ 23న జరగాల్సిన నీట్‌పీజీ ప్రవేశ పరీక్ష వాయిదా పడింది. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ పరీక్ష వాయిదా వేసినట్లు వైద్యారోగ్యశాఖ తెలిపింది. కొత్త తేదీని త్వరలోనే ప్రకటిస్తామని చెప్పింది. "విద్యార్థులకు కలిగిన అసౌకర్యానికి విచారం వ్యక్తం చేస్తున్నాం. విద్యార్థుల ప్రయోజనాలతోపాటు పరీక్షా ప్రక్రియలో పారదర్శకతను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం" అని వైద్యారోగ్యశాఖ తెలిపింది. మరోవైపు, యూజీసీ నెట్, నీట్ యూజీ పరీక్షల నిర్వహణ విషయంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీNTA తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. ఈ పరిణామాల నడుమ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్‌టీఏ డైరెక్టర్ జనరల్ సుబోధ్ సింగ్ ఆ పదవి నుంచి తొలగించింది. భారత వాణిజ్య ప్రచార సంస్థ (ఐటీపీఓ) ఛైర్మన్, ఎండీ ప్రదీప్ సింగ్ ఖరోలాకు ఎన్‌టీఏ డైరెక్టర్ జనరల్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. సుబోధ్‌ను కేంద్ర సిబ్బంది, వ్యవహారాలశాఖలో రిపోర్టు చేయాలని ఆదేశించింది



# హైదరాబాద్ తగ్గిన ఇండ్ల అమ్మకాలు

- రియల్ ఎస్టేట్ అమ్మకాల స్థితిగతులపై వెల్లడించిన నివేదిక
- దేశంలోని 9 నగరాల్లో మార్కెట్‌ను అంచనా వేసిన ప్రాప్‌ఈక్విటీ
- గతేడాదితో పోల్చితే అమ్మకాల్లో -20శాతం తగ్గుదల
- ఎన్నికల ఏడాది కావడంతోనే మందగమనంగా సిటీ మార్కెట్

**ఏడాది కాలంగా అమ్మకాలు**

| నగరం | 2023 | 2024 | పెరుగుదల |
|---|---|---|---|
| ఢిల్లీ | 9635 | 10198 | 7శాతం |
| నవీముంబై | 6640 | 9035 | 36శాతం |
| కోల్‌కతా | 4025 | 5130 | 23శాతం |
| చెన్నయ్ | 4950 | 4851 | -2శాతం |
| థానే | 22956 | 25041 | 9శాతం |
| పుణే | 26586 | 22482 | -20శాతం |
| బెంగుళూరు | 15088 | 15127 | 0.1శాతం |
| ముంబై | 13219 | 13032 | -2శాతం |
| హైదరాబాద్ | 18757 | 15016 | -20శాతం |

**విశాలభారతి, హైదరాబాద్ :**

రియల్ ఎస్టేట్ రంగానికి హాట్ కేక్ లాంటి హైదరాబాద్ నగరంలో అమ్మకాలపై ఎన్నికల ప్రభావం స్పష్టంగా కనిపించింది. గతేడాది నవంబర్‌కు రెండు నెలల ముందు నుంచే తెలంగాణ వ్యాప్తంగా రియల్ క్రయవిక్రయాలు పడిపోయాయి. అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ ఏడాది రెండో త్రైమాసికం వరకు రియల్ ఎస్టేట్ అమ్మకాలు పూర్తి స్థాయిలో పుంజుకోలేదు. దేశంలోని అన్ని ప్రాంతాల్లో నమోదైన రియల్ అమ్మకాలను నివేదించిన రియల్ ఎస్టేట్ డాటా అనలిటికల్ సంస్థ ప్రాప్‌ఈక్విటీ వచ్చే మూడు నెలలు కూడా ఇదే తీరుగా మందకొడిగానే అమ్మకాలు జరిగే పరిస్థితులు ఉన్నాయని అంచనా వేస్తోంది. అయితే రియల్ ఎస్టేట్ రంగ నిపుణులు హైదరాబాద్ నగరానికి ఆయువుపట్టు అయినా రియాల్టీ క్రమంగా పుంజుకుంటోందని అందుకు కొత్తగా వస్తున్న ప్రాజెక్టులే నిదర్శనమని చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే బిల్డర్లు కూడా ఇన్వెంటరీపై దృష్టి పెట్టి అమ్మకాలు జరపడంతో క్రమంగా పుంజుకుంటుందని వివరిస్తున్నారు.దక్షిణాధిలోనే అత్యంత నివాస ప్రాంతాల్లో ఒకటైన హైదరాబాద్ గడిచిన పదేళ్లలో అనూహ్య రీతిలో అభివృద్ధి చెందింది. పుష్కళమైన పెట్టుబడులు, వేలాది మందికి ఉపాధి అవకాశాలు, అంతకు మించి మెరుగైన జీవన ప్రమాణాలు, మౌలిక వసతుల కల్పనతో నగరంలో క్రమంగా మార్కెట్ విస్తరించింది. హైదరాబాద్ నగరానికి మణిహారం లాంటి అవుటర్ రింగు రోడ్డు ఆధునిక హైదరాబాద్ నగరానికి ప్రతిరూపంగా అభివృద్ధి చెందుతూ ఊహించని స్థాయిలో నిర్మాణ కార్యాకలాపాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్‌కు ఎకనామికల్ గ్రోత్ ఫ్యాక్టర్ అయినా ఐటీ కారిడార్ నుంచి అవుటర్ రింగు వరకు ఉన్న ప్రాంతాలన్నీ రియల్ ఎస్టేట్ రంగానికి వేదికగా మారాయి. ఈ క్రమంలో మాదాపూర్ నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్, రాయదుర్గం, గచ్చిబౌలి, కొండాపూర్ వంటి ప్రాంతాలలో ఒక్కసారిగా ఆకాశ హర్మ్యాలు అందుబాటులోకి వచ్చాయి. ఇక అవుటర్ రింగు రోడ్డును ప్రామాణికంగా తీసుకుని, అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుకు మధ్య విస్తరించి ఉన్న ప్రాంతాలన్నీ కూడా హైరైజ్ ప్రాజెక్టులు అందుబాటులోకి రావడంతో ఆ ప్రాంతం ఊహకందని స్థాయిలో రూపాంతరం చెందుతున్నది. దీంతోపాటు ఉపాధి అవకాశాల దృష్ట్యా నగరానికి వస్తున్న వలసలతో జనాభా భారీ స్థాయిలో పెరుగుతుంది. ప్రస్తుతం 2 కోట్లపైనే ఉన్న హైదరాబాద్ నగరంలో అత్యంత నివాసయోగ్యమైన ప్రాంతం, ఐటీ కేంద్రంగా ఐటీ కారిడార్ పరిసర ప్రాంతాలన్నీ అందుబాటులోకి వచ్చాయి. ఈ స్థాయిలో విస్తరించిన హైదరాబాద్ కేంద్రగా రియాల్టీ రంగం అభివృద్ధి చెందడంతో భూములు, ఇండ్ల ధరలు గడిచిన ఐదేళ్లలో అనూహ్య రీతిలో పెరిగి విపరీతమైన పెట్టుబడులను ఆకర్షించాయి. కానీ ఇటీవల కాలంలో రియల్ ఎస్టేట్ రంగం మందగమనంతో సాగుతోంది. వరుసగా వస్తున్న ఎన్నికలు, ఆంక్షల ప్రభావం కారణంగా మనీ ఫ్లో తగ్గడంతో కొత్తగా రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు రాలేదు. అదే సమయంలోనూ ఇండ్ల అమ్మకాలు కూడా క్రమంగా తగ్గడంతో హైదరాబాద్ కేంద్రంగా ఈ ఏడాది రెండో త్రైమాసికం నుంచి అత్యల్ప స్థాయిలో అమ్మకాలు జరుగుతున్నట్లుగా తాజాగా వెల్లడించిన గణాంకాల్లో తేలింది.

**అమ్మకాలు పెరగకున్నా డిమాండ్ తగ్గలే...**

ఇండ్ల అమ్మకాలపై ప్రాప్‌ఈక్విటీ పరిగణనలోకి తీసుకున్న నగరాల్లో ఒక్క హైదరాబాద్‌లోనే అత్యధికంగా అమ్మకాలు పడిపోయాయి. అంత మాత్రాన డిమాండ్ తగ్గినట్లు కాదనీ రియల్ వర్గాలు భావిస్తున్నాయి. హైదరాబాద్‌లో నివాసాలకు కొనుగోలుదారుల నుంచి పెద్ద ఎత్తునే ఆసక్తి చూపుతుండేవారు. కానీ ఈసారి అందుకు విరుద్ధంగా అంచనాలుండటం, మార్కెట్ కూడా ప్రతిస్పందించడం హైదరాబాద్ రియాల్టీపై ప్రాధాన్యత సంతరించికున్నది. ఇక రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో మార్కెట్ ప్రతికూలంగా కొనసాగడం కూడా ఇప్పుడు తెలంగాణ రియల్ ఎస్టేట్ రంగాన్న మరింత ప్రభావితం చేస్తుందనే అభిప్రాయం వ్యక్తమైతుంది. గత పదేళ్లలో అప్పటి తొలి ప్రభుత్వం హైదరాబాద్ కేంద్రంగా రియల్ ఎస్టేట్ రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసింది. దీంతోపాటు ఐటీతోపాటు అనుబంధ, ఐటీయేతర రంగాలను ప్రోత్సహించింది. దీంతో బడా సంస్థల రాకతో ఇండ్లకు డిమాండ్ ఏర్ప డింది. అయితే కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో రియల్టీపై ఫోకస్ పెట్టకపోవడంతోనే మార్కెట్‌లో కదలిక లేదని అభిప్రాయం వ్యక్తం అవుతున్నది.

**1.21 లక్షల యూనిట్ల విక్రయాలు**

దేశంలోని 9 ప్రధాన నగరాల్లో గతేడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు 1,21,856 యూనిట్ల ఇండ్ల అమ్మకాలు జరిగాయి. ఈ లెక్కన గతేడాదితో పోల్చితే 2శాతం తగ్గి ఈ ఏడాది ఏప్రిల్‌జూన్‌లో 1,19,901 యూనిట్లకే పరిమితం అయ్యే అవకాశం ఉందని ప్రాప్ ఈక్విటీ అంచనా వేసింది. ఇక ఈ ఏడాది తొలి త్రైమాసికంలో అమ్మకాలతో పోల్చితే దేశవ్యాప్తంగా 18 శాతం పడిపోనున్నాయి. జనవరి నుంచి మార్చి వరకు 1,46,194 ఇండ్ల విక్రయాలు జరిగాయి. ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో భారీ స్థాయిలో మార్కెట్ పెరుగుదల లేదని తేలింది. హైదరాబాద్, పుణేల్లో హౌజింగ్ సేల్స్‌కు డిమాండ్ లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని చెబుతున్నారు. మొత్తం 9 నగరాల్లో పుణె, హైదరాబాద్‌ల్లో మాత్రమే గతంతో పోల్చితే ఇండ్ల అమ్మకాలు క్షీణిస్తాయని ప్రాప్‌ఈక్విటీ చెప్తున్నది. అయితే బెంగళూరు, ముంబై, చెన్నై నగరాల్లో స్థిరంగానే ఉన్నా... నవీ ముంబై, కోల్‌కతాల్లో ఆకర్షణీయ వృద్ధి నమోదయ్యేందుకు వీలుంటుందని అంచనా వేసింది. పుణే, ఢిల్లీఎన్‌సీఆర్‌లలోనూ చెప్పుకోదగ్గరీతిలోనే నివాస విక్రయాలు పెరిగేందుకు అవకాశం ఉందని చెబుతోంది.

**మందగమనంగా హైదరాబాద్ మార్కెట్....**

**గత ఏడాది వరకు హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ రంగానికి అత్యంత అనుకూలంగా మారింది. ముఖ్యంగా రెసిడెన్షియల్ ప్రాజెక్టులను ఖచ్చితంగా కొనేందుకు ఆసక్తి చూపారు. కానీ ఎన్నికల దృష్ట్యా మార్కెట్ మందగించినట్లుగా పలు నివేదికలు చెబుతున్నాయి. దీంతో ఒక్కసారిగా మార్కెట్ స్తబ్దుగా మారింది. రియల్ ఎస్టేట్ డాటా అనలిటిక్ సంస్థ ప్రాప్‌ఈక్విటీ అంచనా ప్రకారం కూడా ఏప్రిల్ నుంచి ఈ మూడు నెలల కాలం వరకు అమ్మకాలు తగ్గినట్లుగా చెబుతోంది. రెండో త్రైమాసికానికి 10 రోజుల ముందుగానే ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి సంబంధించి దేశంలోని 9 ప్రధాన నగరాల్లో ఇండ్ల అమ్మకాలపై ప్రాప్‌ఈక్విటీ ఓ నివేదికను విడుదల చేసింది. ఈ రిపోర్టు ప్రకారం గతంతో పోల్చితే హైదరాబాద్‌లో హౌజింగ్ సేల్స్ భారీగానే తగ్గినట్టుగా తెలుస్తోంది. గతేడాది ఏప్రిల్-జూన్‌లో నగరంలో నమోదైన ఇండ్ల అమ్మకాలు 18,757 యూనిట్లుగా ఉన్నాయి. అయితే ఈసారి 15,016 యూనిట్లకే పరిమితమైంది. ప్రాప్‌ఈక్విటీ లెక్కల ప్రకారం కూడా విక్రయాలు 3741 యూనిట్ల మేరకు తగ్గుతాయని అంటున్నారు. ఇది 20 శాతానికి సమానంగా ఉంది.**





# పార్టీ మారే ప్రసక్తే లేదు

- కేసీఆర్ ను మళ్లీ ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యం
- రైతు బంధు ఎప్పుడు ఇస్తారు?
- నాట్లేయడం పూర్తయ్యాక ఇస్తే లాభమేంటి?
- 15 వేలు కాదు 10 వేలు కూడా ఇవ్వడం లేదు
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను తెలంగాణకు మళ్లీ ముఖ్యమంత్రి చేయడమే తన లక్ష్యమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో.. నిరంజన్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడిన ఎర్రబెల్లి దయాకర్ రావు కీలక వ్యాఖ్యలు చేసారు. కేసీఆర్ పాలనలోనే అన్నదాతలు సంతోషంగా, సుభిక్షంగా ఉన్నారన్నారు. కేసీఆర్ హయాంలో రైతులకు చిన్న ఇబ్బంది జరగలేదని ఎర్రబెల్లి గుర్తు చేశారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకోవడానికి కాంగ్రెస్ సర్కారుకు సిగ్గుండాలంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రైతుల పరిస్థితి ఘోరంగా ఉందన్నారు. రైతులకు సాయం అనే సరికి రేవంత్ సర్కార్.. కోతలు, షరతులు పెడుతోందంటూ ఎర్రబెల్లి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ పాత రోజులు వచ్చాయన్నారు. ఈ క్రమంలోనే.. తాను పార్టీ మారుతున్నట్టు వస్తున్న వార్తలపై ఎర్రబెల్లి దయాకర్ రావు స్పందించారు. తాను పార్టీ మారే ప్రసక్తే లేదని ఎర్రబెల్లి స్పష్టం చేశారు. కేసీఆర్‌ను మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి చేయడమే తన లక్ష్యమని ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు.

రైతాంగం గొంతు కోయడమే తమ పని అన్నట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవర్తిస్తోందని నిరంజన్ రెడ్డి ఆరోపించారు. ఎన్నికల ముందు ప్రజలను నమ్మబలికి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పాటికే అన్నదాతలకు రైతుబంధు పడాల్సిందన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి.. మూడు సీజన్లు అవుతోందన్నారు. రైతు భరోసా కాదు కదా రైతు బంధు కూడా సరిగా ఇవ్వడం లేదని నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. రైతు భరోసాపై మంత్రి వర్గ ఉపసంఘం వేసి జూలై 15 దాకా డెడ్ లైన్ పెట్టారని.. అప్పటికే నాట్లు పూర్తవుతాయని చెప్పుకొచ్చారు. సీజన్ అయిపోయాక రైతు భరోసా ఇస్తారా అని ప్రశ్నించారు

# పార్టీ మారాలంటూ ఒత్తిడి



- కేసులు పెడుతున్నారు
- అరెస్టులకు భయపడను
- అమెరికాలోని మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణలో కక్షపూరిత రాజకీయాలకు తెరలేపారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఉద్యమం నుంచి తాను రాజకీయాల్లోకి వచ్చానని తెలిపిన ఆయన.. బీఆర్ఎస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అమెరికాలోని వర్జీనియాలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాల్లో విలువలు పాటించాలని అన్నారు. ఒక పార్టీ నుంచి గెలిచాక ఐదేండ్లు అందులోనే ఉండాలని పేర్కొన్నారు. పార్టీ మారాలని తనపై కాంగ్రెస్ ప్రభుత్వం ఒత్తిడి చేస్తున్నదని తెలిపారు. గడిచిన ఆరు నెలల్లో తనపై నాలుగైదు కేసులు పెట్టారని.. విచారణ పేరుతో కమిటీలు వేశారని.. తనతో పాటు భార్య నీలిమ, కొడుకు అనురాగ్‌పై కూడా కేసులు నమోదు చేశారని చెప్పారు. అరెస్టులు, కేసులకు భయపడే ప్రసక్తే లేదని, ఎదురించి పోరాడతానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌లోకి రాకముందు జేఏసీతో కలిసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నానని, అప్పుడు కూడా కేసులు నమోదయ్యాయని చెప్పారు. తనకు కేసులు కొత్త కాదని తెలిపారు.

కాళేశ్వరం అద్భుతమైన ప్రాజెక్ట్ అని పల్లా రాజేశ్వర్ రెడ్డి కొనియాడారు. నిపుణుల సలహాతో దాన్ని నిర్మించార.. కానీ అవగాహన లేమితో కొందరు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఈ విషయం ప్రజలకు ఇప్పుడిప్పుడే అర్థమవుతుందని చెప్పారు. కేసీఆర్ శ్వాస, ధ్యాస తెలంగాణే అని అన్నారు. తెలంగాణ తలెత్తుకుని నిలబడేలా కేసీఆర్ చేశారని అన్నారు.

# వసతులు నిల్, దోపిడీ ఫుల్






- జోరుగా ప్రైవేట్ విద్యాసంస్థల వ్యాపారం
- భారమవుతున్న పిల్లల చదువులు
- పుస్తకాలు, యూనిఫాం, బ్యాగుల నిలువుదోపిడి
- విద్యాహక్కు చట్టానికి తూట్లు
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

**మణుగూరు, విశాలభారతి:** ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. వేలకువేలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల జేబులు గుల్ల చేస్తున్నారు. ఈటెక్నో, కాన్సెప్ట్, టాలెంట్ వంటి పేర్లతో పాఠశాలలు నెలకొల్పి విద్యా వ్యాపారానికి తెర తీస్తున్నారు. ఫీజుల నియంత్రణ కమిటీ వేసి చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ కిమ్మనడం లేదు. ఇప్పటికే పెరిగిన ధరలతో సతమవుతున్న మధ్యతరగతి కుటుంబాలు పిల్లల ఫీజులు కట్టలేక అవస్థలు పడుతున్నారు. ఫీజుల పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారు గానీ విద్యలో నాణ్యత మాత్రం చూపడం లేదు. మంచి, చెడు చెప్పి విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులే నిర్లక్ష్యం వహిస్తున్నారు.

**ఇష్టారీతిగా వసూలు**

ఒక్కో పాఠశాలలో ఒక్కో తరహా ఫీజులు వసూలు చేస్తున్నారు. ఒకరు కాన్సెప్ట్, టాలెంట్, ఈటెక్నో అనే పేర్లతో, ఇంకొకరు ప్రత్యేక సదుపాయాలు, స్పెషల్ క్లాసులు, కంప్యూటర్ శిక్షణ అంటూ వేల రూపాయలను దండుకుంటున్నారు. మండలంలోని ప్రైవేటు పాఠశాలల్లో నర్సరీకి రూ.8వేల నుంచి రూ.10 వేల వరకు వసూలు చేస్తున్నారు. ఇక 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఫీజులు చూస్తే దిమ్మ తిరిగిపోతుంది. ఫీజులతోపాటు బస్సు చార్జీలంటూ అదనంగా దోచేస్తున్నారు. అంతేకాకుండా పుస్తకాలు, యూనిఫాం, బ్యాగు, టై, బెల్ట్‌ల కోసమంటూ అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. అయితే ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రతీ ఏడాది ఫీజులు పెంచడానికి తల్లిదండ్రుల ఆలోచనలే కారణమంటూ విమర్శలు వస్తున్నాయి. ప్రైవేటులో అయితే తమ పిల్లలు బాగా చదివి ఉన్నత ఉద్యోగాలు పొందుతారనే భావనలో ఉండటంతో ఇష్టానుసారం ఫీజులు పెంచుతూ పోతున్నారు. స్కూళ్లల్లో ఫీజుకు తగ్గ వసతులు ఉన్నాయా.. ?అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారా..? లేరా? అనే విషయాలపై అసలు దృష్టి.సారించడం లేదు.

**అర్హత లేకున్నా**

**పినపాక మండలంలోని ఏడూళ్ళ బయ్యారంలో ఓ ప్రైవేటు పాఠశాలల్లో అర్హత లేని వారిని ఇంటర్, డిగ్రీ చదివిన వారిని ఉపాధ్యాయులుగా నియమించుకుంటున్నారు. ఇది బయటకు తెలియకుండా ఒకరిద్దరు అర్హత కలిగిన ఉపాధ్యాయులను, ఓ కేరళ టీచర్‌ను నియమించుకొని వారిచే బోధన చేయిస్తున్నామని హంగామా చేస్తున్నారు. ఈ పాఠశాల ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తూ మండలంలో మేమే టాపర్గా ఉన్నామంటూ అంటూ ప్రచారం చేసుకుంటున్నారు.**

**ప్రైవేట్ పాఠశాలల్లో**

అడ్మిషన్లు పూర్తయ్యాక పిల్లలకు ఎవరు, ఏం బోధిస్తున్నారన్న విషయాన్ని తల్లిదండ్రులు కూడా పట్టించుకోవడం లేదు. ఇక ప్రభుత్వ పాఠశాలల్లో ఎంఎస్సీ, బీఈడీ చేయడంతో పాటు డీఎస్సీలో ఎంపికైన వారిని మాత్రమే ఉపాధ్యాయులుగా నియమిస్తారు. ఈ విషయం తెలిసి కూడా సర్కార్ బడులకు పిల్లలను పంపించడానికి తల్లిదండ్రులు ఇష్టపడటం లేదు. దీనిని అదునుగా చేసుకొని ప్రైవేట్ విద్యా సంస్థలు ముక్కుపిండి మరీ ఫీజులు వసూలు చేస్తున్నాయి. వాస్తవానికి విద్యార్థుల నుంచి వసూలు చేసిన ఫీజుల్లో 50 శాతం ఉపాధ్యాయుల వేతనాల కోసం ఖర్చు చేయాలి. ఇది కూడా ఎక్కడా అమలు కావడం లేదు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు ఫీజుల కట్టడికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేకపోతే పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఫీజుల భారం మరింత పెరిగే అవకాశం ఉంది. ఇకనైనా ఈ పాఠశాలపై జిల్లా విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.







# గ్రామాలకు వాల్యూ 'గోల్డ్' దుకాణాలు

- తెలంగాణలోనే తొలి మొబైల్ గోల్డ్ కొనుగోలు సెంటర్ ప్రారంభం
- అందుబాటులోకి తెచ్చిన ప్రముఖ జువెల్లరీ, బులియన్ వ్యాపార సంస్థ క్యాప్స్ గోల్డ్




**విశాలభారతి, హైదరాబాద్:** ప్రముఖ జువెల్లరీ, బులియన్ వ్యాపార సంస్థ క్యాప్స్ గోల్డ్ అనుబంధ సంస్థ అయిన వాల్యూ గోల్డ్ గ్రామీణ ప్రాంతాల కోసం తెలంగాణలోనే మొట్టమొదటి మొబైల్ గోల్డ్ కొనుగోలు సేవలను ప్రారంభించింది. శనివారం అమీర్‌పేట్‌లోని సారథి స్టూడియోస్‌లో ప్రారంభోత్సవ వేడుక అట్టహాసంగా జరిగింది. నటి అనసూయ భరద్వాజ్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయన్సర్లు, బ్లాగర్లు, పలువురు ప్రముఖ అతిథులుగా హాజరయ్యారు. ఇప్పటికే ఉప్పల్, కూకట్‌పల్లి, బంజారాహిల్స్, సికింద్రాబాద్‌లలో ఉన్న శాఖలతో పాటుగా వాల్యూ గోల్డ్ తన ఐదవ శాఖను చింతల్‌లో ప్రారంభించింది. ఇప్పటికే కంపెనీ అన్ని శాఖలలో రిటైల్ కొనుగోళ్లకు వీలుగా బంగారం, వెండి నాణేలను ప్రవేశపెట్టింది. ఇక వాల్యూ గోల్డ్ మొబైల్ గోల్డ్ కొనుగోలు సెంటర్ పర్యటన కరీంనగర్ జిల్లా నుంచి ప్రారంభించింది. ఈ టూర్ కరీంనగర్, పెద్దపల్లి, హుజూరాబాద్, సిరిసిల్ల, సిద్దిపేట మీదుగా సాగుతుందని వాల్యూ గోల్డ్ డైరెక్టర్ అభిషేక్ చందా తెలిపారు. అనంతరం మాట్లాడుతూ బంగారు మార్పిడి ప్రక్రియలో పారదర్శకత, సులభమైన విధానాలను అమలులోకి తీసుకురావడమే తమ ఉద్దేశమన్నారు. తెలంగాణలోనే తొలిసారిగా మొబైల్ బంగారం కొనుగోలు సేవలను గ్రామీణ ప్రాంతాల్లో ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. 124 ఏళ్ల క్రితమే క్యాప్స్ గోల్డ్ స్థాపించామని, తమ వారసత్వ యాజమాన్య వ్యాపార సంస్థగా, దేశంలోని ప్రముఖ బంగారం వెండి బులియన్ వ్యాపార సంస్థల్లో ఒకటిగా నిలిచామన్నారు. ఈ రంగంలో నైపుణ్యం, విలువలకు కట్టుబడి హాల్‌మార్క్ సర్టిఫైడ్ బులియన్ డీలరుగా గుర్తింపు తెచ్చుకున్నామన్నారు. క్యాప్స్ గోల్డ్ గ్రామీణ ప్రాంతాల కోసం తెలంగాణలోనే మొట్టమొదటి సారిగా మొబైల్ గోల్డ్ కొనుగోలు సేవలను అందుబాటులోకి తెచ్చినట్లుగా అభిషేక్ వివరించారు.

**వెంటనే ప్రభుత్వం పెట్టుబడి సహాయం అందించాలి.**

**వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో ఇప్పటికే పంట పొలాలను సిద్ధం చేశాం. పత్తి విత్తనాలు, ఇతర ఖర్చుల కోసం అప్పులు చేయాల్సి వస్తుంది. రైతులకు పెట్టుబడి కోసం రైతు భరోసా కింద ప్రభుత్వం డబ్బులు ఇస్తే సహాయంగా ఉంటుంది. వెంటనే ప్రభుత్వం పెట్టుబడి సహాయం అందించాలి.**

**- దగ్గులమల్లయ్య, రైతు చిల్పకుంట్ల**



# రైతుభరోసా అమలయ్యేనా..?

- అధికారంలోకి వస్తే రూ.15 వేలు ఇస్తామన్న రేవంత్

- గత సీజన్‌లో రూ.10 వేలే ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం
- సీజన్ ప్రారంభమైనా నిర్లిప్తతలోనే సర్కారు
- పెట్టుబడి సాయం కోసం రైతుల ఎదురుచూపు
- ఇప్పటికే ప్రారంభమైన పంటల సాగు
- ఇంకా అందని ప్రభుత్వ ఆర్థిక సాయం
- ఈసారైనా 'రైతు భరోసా' అమలు చేసేనా?
- నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ



**విశాలభారతి,నూతనకల్ :**

రైతుభరోసా కోసం అన్నదాతలు ఎదురు చూస్తున్నారు. వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించి రైతులు అప్పులు చేయకుండా ఆదుకునేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టింది. అనంతరం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పథకం పేరు రైతు భరోసాగా మార్చారు. ఎకరానికి రూ. 10 వేల నుంచి రూ.15 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ వానాకాలం సీజన్ ప్రారంభమైన రైతు భరోసా విషయంలో స్పష్టత లేకపోవడంతో రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. రైతులు పొలాల్లో దుక్కులు దున్ని సాగుకు సిద్ధం చేశారు.. అయితే, సీజన్ ఆరంభంలోనే అందాల్సిన రైతుబంధు సాయం ఇంకా అందకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. పంట పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. కేసీఆర్ హయాంలో జూన్‌లోనే రైతులకు రైతుబంధు డబ్బులు వచ్చేవి. దీంతో కర్షకులకు విత్తనాలు, ఎరువుల కొనుగోలుకు ఎలాంటి ఢోకా ఉండేది కాదు. కానీ, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పరిస్థితి మారిపోయింది.. వానాకాలనికి సంబంధించిన ఇంకా ప్రక్రియనే మొదలు పెట్టలేదు. దీంతో డబ్బులు ఎప్పుడు వస్తాయో తెలియక రైతులు అయోమయం చెందుతున్నారు. పంటల సాగుకు అవసరమైన పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారుల వైపు దృష్టి సారిస్తున్నారు.

**రైతుభరోసా అమలయ్యేనా..?**

తాము అధికారంలోకి వస్తే రైతుబంధు కింద ఇస్తున్న మొత్తాన్ని మరింత పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందర వాగ్దానం చేసింది. రైతుభరోసా పేరిట ఎకరాకు ఇప్పుడిస్తున్న రూ.10 వేలకు అదనంగా రూ.5 వేలు కలిపి ఏటా రూ.15 వేలు అందిస్తామని ప్రకటించింది. కౌలు రైతులకూ రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చింది. అయితే, గత డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కారు తాము చెప్పినట్లుగా రైతుభరోసా అమలు చేయలేదు. కేసీఆర్ ఇచ్చినట్లే యాసంగి పెట్టుబడి సాయాన్ని రూ.5 వేలకు పరిమితం చేసింది. వానాకాలం నుంచి రైతుభరోసా అమలు చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్.. ఇప్పటివరకూ ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. అసలు పెట్టుబడి సాయం చేస్తారా..? చేస్తే రూ.10 వేలు ఇస్తారా.. లేక ఇచ్చిన మాట ప్రకారం రూ.15 వేలకు పెంచుతారా? అన్న దానిపై స్పష్టత కరువైంది.

**విత్తనాల కొనుగోలు కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నా రైతులు**

పంటల సాగు ఆరంభానికి ముందే రైతులకు పెట్టుబడి అందించాలన్నది రైతుబంధు ముఖ్య ఉద్దేశం. కానీ, కాంగ్రెస్ సర్కారు ఆ లక్ష్యాన్ని నీరుగార్చేసింది. ఇక, వానాకాలం సాయానికి సంబంధించి ఇప్పటికీ ఉలుకుపలుకు లేదు. సీజన్ ప్రారంభం కావడం, తొలకరి జల్లులు కురుస్తుండడంతో రైతులు పంటల సాగులో నిమగ్నమయ్యారు. అయితే, రైతుబంధు డబ్బులు పడకపోవడంతో విత్తనాలు, ఎరువుల కొనుగోలుకు డబ్బుల్లేక అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. నిర్ణీత సమయంలోగా డబ్బులు రాకపోతే అదును దాటిపోతుందన్న భయంతో రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. మరికొందరు రైతులేమో రైతుబంధు సాయం రాగానే వడ్డీతో తిరిగి చెల్లిస్తామని చెప్పి డీలర్ల వద్ద ఉద్దెర పెట్టి విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేస్తున్నారు

**పంట పెట్టుబడికి కష్టమవుతుంది**



**సొంతంగా మూడు ఎకరాల పొలం ఉంది, మరో ఐదు ఎకరాలు కౌలు తీసుకొని పత్తి వేశాను. వరిపంటలను సాగు చేసేందుకు సిద్ధం చేశాను. ఎకరాకు దాదాపు రూ.30 వేలకు పైగా పెట్టుబడి పెట్టాలి. ప్రభుత్వం పెట్టుబడి సహాయం అందిస్తే రైతులకు అప్పులు కాకుండా ఉంటారు.**

**మున్న సైదులు, యువరైతు చిల్పకుంట్ల**



# 9వ వార్డులో హెల్త్ క్యాంప్

**చిట్యాల, విశాలభారతి:** మున్సిపాలిటీ 9వ వార్డులో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ సౌజన్యంతో వికేర్ ఉచిత హెల్త్ క్యాంపు వార్డ్ కౌన్సిలర్ బెల్లి సత్తయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ వార్డు ప్రజలుఆరోగ్యం పట్ల నిర్లక్షం చేయొద్దని అన్నారు. హెల్త్ చెకప్ క్యాంప్ కి విచ్చేసి డాక్టర్ ను కలిసి తమ ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవడం జరిగిందని ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ జగని బిక్షం రెడ్డి, అగు అశోక్, తిరుపతి రెడ్డి, కోలను చెల్మి జంగయ్య, అరూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనతోనే మెరుగైన అభివృద్ధి

- ప్రమాదాల నివరణకై ఫ్లై ఓవర్ నిర్మాణం - ఎమ్మెల్యే
- చిట్యాల లో ఫ్లై ఓవర్ శంకుస్థాపన చేయనున్న మంత్రి



**చిట్యాల, విశాలభారతి:** ప్రజా పాలనతోనే మెరుగైన అభివృద్ధి జరుగుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం చిట్యాలలోని జాతీయ రహదారి 65 పై ఫ్లై ఓవర్ నిర్మాణ పనులకి జరగబోయే శంకుస్థాపన వివరాలని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి పాల్గొని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతీయ రహదారి 65 పై జరుగుతున్న ప్రమాదాల నివారణకై మంత్రి వెంకటరెడ్డి చేసిన కృషి ఫలించిందని జాతీయ రహదారి 65 చిట్యాల పట్టణంలో ఫ్లైఓవర్ నిర్మాణానికి రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదివారం శంకుస్థాపన చేయనున్నారని అన్నారు. మంత్రి వెంకట్ రెడ్డి గతంలో ఎంపీగా ఉన్న సమయంలో జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాల గూర్చి ఎన్ హెచ్ ఏ ఐ, కేంద్రమంత్రి నితిన్ గట్కరి దృష్టికి తీసుకెళ్లి నిధుల విడుదల చేయించడం జరిగిందని ఈ సందర్భంగా మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య యాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్ కాటం వెంకన్న, కౌన్సిలర్లు రెముడాల లింగస్వామి, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, నాయకులు నర్ర మోహన్ రెడ్డి, పందిరి రమేష్, ఎద్దులపూరి కృష్ణ, ఏర్పుల పరమేష్,ఎస్కే ఇబ్రహీం,జంపాల వెంకన్న, జిట్టా చంద్రకాంత్, ముబీన్, సల్లరాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పవర్ లిఫ్టింగ్ పోటీలకు సిద్ధమవ్వాలి

- పవర్ లిఫ్టింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి

**భద్రాచలం, విశాలభారతి:** జులై 6, 7 తేదీలలో ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు సిద్ధమవ్వాలని భద్రాద్రి కొత్తగూడెం పవర్ లిఫ్టింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొనే క్రీడాకారుల యొక్క వివరాలను, జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి కి ఈనెల 26వ తారీకు లోపు తెలుపగలరనీ ఆయన పేర్కొన్నారు. క్రీడాకారులకు ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే 9966588688 ఈ నెంబర్ను సంప్రదించగలరనీ అన్నారు., క్రీడలు మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉంచటమే కాకుండా, విద్యా ఉద్యోగాలలో క్రీడలకు ప్రత్యేక రిజర్వేషన్లు అమలు చేస్తున్న సంగతి తెలిసిందే, కావున చదువుకునే క్రీడాకారులు స్పోర్ట్స్ కోటలో ఇచ్చిన రిజర్వేషన్లను ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.



# సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

**చిట్యాల, విశాలభారతి:** ఆరెగూడెంలో శుక్రవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఏక కాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీకి మంత్రివర్గం ఆమోదం తెలిపినందుకు అరేగూడెం కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్ర పటాలకు గ్రామశాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగంపల్లి కిషోర్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాధవరెడ్డి మాజీ ఉప సర్పంచ్ రాచమళ్ళ జానయ్య పాలసంగం డైరెక్టర్ ఆరూరి సునంద యాదయ్య నందిపాటి నర్సింహా జోగు నర్సింహా బేంబిరి సత్తయ్య భూతల నర్సింహా సాపిడి శ్రీను దశరథ తిరుమలయ్య ధర్నె శ్రీను యూత్ అధ్యక్షులు నందిపాటి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విద్యా శాఖ మంత్రి ఎక్కడ..?

- ఆరు నెలలు అవుతున్నా మంత్రి లేదు
- బీజేపీ పట్టణ అధ్యక్షులు సంకలమద్ది సత్య నారాయణ రెడ్డి



**పాలకీడు, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రం లో విద్యా శాఖకి మంత్రి లేరని స్థానిక నేరేడుచర్ల పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో బీజేపీ పట్టణ అధ్యక్షులు సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అవుతున్నా రాష్టానికి ఇంత వరకు విద్యాశాఖ మంత్రి లేరని ఆయన అన్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై ఇన్ని రోజులు అవుతున్నా ఇప్పటి వరకు విద్యా శాఖకి మంత్రి లేరని ఆయన అన్నారు.ఢిల్లీ నుంచి ఆదేశాలు వస్తే రాష్టానికి విద్యా శాఖ మంత్రి ని ఏర్పాటు చేస్తడేమో రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు. విద్యార్థుల సమస్యల కోసం, ఉపాధ్యాయుల సమస్యల కోసం రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే విద్యాశాఖ కి మంత్రి ని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.



# ఉద్యానవన క్షేత్రంలో గో పూజలు

**సూర్యాపేట, విశాలభారతి:** భారతీయులు ఆవును గోమాత అని పిలుస్తారుని గోవు పవిత్రతకు శుభానికి చిహ్నం అని శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్షులు నూకా వెంకటేశం గుప్తా, దేవాలయ అర్చకులు భట్టారం వంశీకృష్ణశర్మఅన్నారు. శనివారం ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని ఆత్మకూరు మండలం పాత సూర్యాపేట స్టేజి వద్ద గల శ్రీ సంతోషి మాత ఉద్యానవన క్షేత్రం లో గల గోశాలలో ల గోవులకు గో పూజలు, మారేడు చెట్టు కింద గల పరమశివునికి అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గోవు యొక్క పాలు, మూత్రము పేడ ఎంతో పవిత్రమైనది. ఆవును పూజించిన రోజున పనులు ప్రారంభించడం ఎంతో శుభ సూచకంఅన్నారు. శ్రీ కృష్ణ పరమాత్మ గోపాలకుడిగా వ్యవహరించాడని పురాణాలు చెబుతున్నాయన్నారు. ప్రాచీన పవిత్ర భారతీయ సంస్కృతీ సంపదలకు ప్రతీక గోమాత అని భారతీయులకు అనాది నుంచీ ఆరాధ్య దేవత గోవుఅన్నారు. మానవ జాతికి ఆవుకన్న మిన్నగా ఉపకారం చేసే జంతువు మరొకటి లేదన్నారు. గోవులు అధికంగా క్షీరం ఇవ్వాలనీ, అవి ఎన్నడూ ఎవరిచేతా దొంగిలింపబడరాదనీ, దుష్టుల వాతపడగూడదనీ, అధిక సంతతి పొందాలనీ, యజుర్వేదంలో చేయబడిందన్నారు. కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయం కమిటీ సభ్యులు బెలిదే అశోక్, సోమ శ్రీశైలం, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య యామ వెంకటేశ్వర్లు, దేవరశెట్టి సోమయ్య, ముదిరెడ్డి లింగారెడ్డి , విజయలక్ష్మి, మల్లికాంబ, శ్రీ సంతోషిమాత దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం,వాసవి సీనియర్ సిటిజన్ సభ్యులు ,భక్తులు పాల్గొన్నారు.



# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే మహిళ శక్తి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**సూర్యాపేట, విశాలభారతి:** మహిళలను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం చెపట్టిన మహిళ శక్తి కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేసి ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో డిపిఎంలు, ఏపీఎంలు, సీసీలు, మండల సమాఖ్య ప్రెసిడెంట్, సెక్రటరీలతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ మహిళలను ప్రత్యేక లక్ష్యంతో వచ్చే ఐదేళ్లలో బలోపేతం చేయడమే లక్ష్యంగా మహిళా శక్తి ద్వారా 14 రకాల కార్యక్రమాలు చేపడుతున్నామని కలెక్టర్ అన్నారు. అందులో భాగంగా పాఠశాల విద్యార్థులకు, పాఠశాలలు తెరిచే సమయానికి ఏకరూప దుస్తులు అందించి జిల్లాకు మంచి పేరు తెచ్చారని కలెక్టర్ పేర్కొన్నారు .సెర్ప్ లో ఉన్న సామర్థ్యం ఎవరికీ లేదని ,వారి సామర్థ్యాన్ని వారి లక్ష్యంపై పెట్టాలని కలెక్టర్ సూచించారు. మహిళ శక్తి క్రింద మైక్రో ఎంటర్ప్రైజెస్, కుట్టు కేంద్రాలు, పాడి పశువులు, బ్యాక్ యాడ్ పౌల్ట్రీ, సంచార మత్స్య విక్రయ అవుట్లెట్లు, మిల్క్ ప్యాలెస్, మీసేవ, ఈవెంట్ మేనేజ్మెంట్, మహిళా క్యాంటీన్లు, సోలార్ యూనిట్లు ,ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్, కస్టం హైరింగ్ కేంద్రాలు వంటి 14 రకాల కార్యకర్తలు చేపట్టుటకు మండలాల వారిగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. సమావేశంలో డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, జిల్లా మత్స్యశాఖ అధికారి టి రూపేందర్ సింగ్, మహిళా సమైక్య అధ్యక్షురాలు పి సరస్వతి ,సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.



# చోరీ చేస్తుండగా దొంగను పట్టుకున్న యజమాని

**పాలకీడు, విశాలభారతి:**.నేరేడు చర్ల మండల కేంద్రం లోని శివాలయం రోడ్డులో పట్ట పగలే తాళం వేసి ఉన్న ఇంట్లో చోరి జరిగింది. ఇంటి యాజమాని, ఆయన భార్య కలిసి జానపహాడ్ వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి ఇంట్లో కి వెళ్తుండగా గేట్ ఎవరో ఓపెన్ చేశారు అని అనుకోని ఇంట్లో కి వెళ్లి చూడగా ఇంకో వైపు ఉన్న తలుపులు తీసి ఉన్నాయి. అలాగే లోపలకి వెళ్లగా దొంగ బయటకు వచ్చి ఎవరు మీరు అని మమ్మల్నే అడిగారు, ఇంతలో మా ఆయన ఎవడువురా అని గట్టిగా అడగగా వెంటనే మా నుంచి గోడ దూకి పారిపోతుండగా, మా ఆయన కూడా దొంగతోపాటే పరిగెత్తి ఒక దొంగను పట్టుకొని చెట్టుకు కట్టేసారు. ఇంతలో మా ఇంట్లో దాగి ఉన్న ఇంకో ఇద్దరు దొంగలు పారిపోయారు. దొరికిన దొంగను చుట్టుపక్కల ఉన్న వాళ్లు అందరు కలిసి చెట్టు కు కట్టేసి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పజేప్పారు. ఇట్టి దొంగతనం లో 60 వేల రూపాయలు ధనం, మూడు తులాలు విలువైన ఉంగరాలు , చెవిద్దిద్దులు ఉన్నట్లు భాదితులు తెలిపారు.



# రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

- సాధారణ కాన్పులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి
- ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, విశాలభారతి**: ఆరోగ్య సమస్యలపై వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందాలని , ఆసుపత్రిలో రోగులకు మంచి నాణ్యమైన వైద్యం అందాలని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తదుపరి హాజరు శాతం పతిశీలించి దిశానిర్దేశం చేశారు. ఆసుపత్రిలో వచ్చిన రోగులను కలెక్టర్ వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఐసీయూలో బెడ్స్, డ్రగ్స్ అలాగే నిరంతరం శానిటేషన్ చేపట్టాలని అలాగే ప్రసూతి కోసం వచ్చే గర్భిణీలకు ఎక్కువగా సాధారణ కాన్పులు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆసుపత్రులలో ఎక్కడ కూడా మందుల కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. ఆసుపత్రిలోని జనరల్ క్యాజువాలిటి, ఆర్థో వార్డు లను తనిఖీ చేసి రోగులతో అందుతున్న వైద్యం సేవల గురించి ఆడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అత్యవసరంగా కావలసిన వాటిని ఒక నివేదిక రూపంలో అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్సోత్తం, డాక్టర్ నర్సంహ, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



# మద్యం మాఫియాని అరికట్టాలి

- ఎక్సైజ్ అధికారులను నిలదీస్తున్న ధర్మ సమాజ్ పార్టీ

**భద్రాచలం, విశాలభారతి:** ధర్మ సమాజ్ పార్టీ భద్రాచలం మండల అధ్యక్షులు వెంకన్న మహారాజ్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మండలంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో, భద్రాచలం ఏరియా ఎక్సైజ్ డిఎస్పిని కలిసి సమస్యలతో కూడిన మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు రవ్వ భద్రమ్మ మాట్లాడుతూ.. భద్రాచలం పట్టణంలో చుట్టుపక్కల గ్రామాలలో అనేక మంది మద్యం వ్యాపారులు విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ, సామాన్య ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా మద్యం కల్తీ చేస్త, కల్తీ చేసిన మద్యం అధిక ధరలకు విక్రయిస్తూ, ప్రజల ఆరోగ్యాలు పాడు చేస్తూ, సంపాదనే దేయంగా వారి వ్యాపారాలను కొనసాగిస్తున్నారనీ ఆవేదన వ్యక్తపరిచారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ కోకన్వీనర్ వెంకట్ మహారాజ్, భద్రాచలం పట్టణ నాయకులు ప్రకాష్ నరేష్ ఇసాక్, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# శ్రీ చైతన్య స్కూల్ బస్సులను సీజ్ చేయాలి

- పుల్లూరి సింహాద్రి పి.డి.ఎస్.య జిల్లా అధ్యక్షులు

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లా కేంద్రంలోని ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలల బస్సులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తూన్నందున బస్సులపై చట్టపరమైన చర్యలు తీసుకోనీ సీజ్ చేయాలని పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో జిల్లా రవాణా శాఖ అధికారి జయప్రకాష్ రెడ్డికి శనివారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పూల్లూరి సింహాద్రి మాట్లాడుతూ, ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాల యాజమాన్యాలు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, నిబంధలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ఫిట్నెస్ లేకుండా బస్సులు నడిపిస్తున్నారని విమర్శించారు. పరిమితి సంఖ్యలో కాకుండా అధిక మందిని విద్యార్థులను బస్సుల్లో ఇరికించి అనేక ప్రమాదాలకు దారి తీసే విధంగా వ్యవహరిస్తూన్నరని తెలిపారు. విద్యార్థుల జీవితాలతో యాజమాన్యాలు ఆడుకుంటున్నారని, అనేకమార్లు తెలియజేసినప్పటికీ వినిపించుకోకుండా అదే తరహాలో కొనసాగుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,అట్టి శ్రీ చైతన్య పాఠశాల తో పాటు నిబంధనలకు విరుద్ధంగా బస్సుల నడుపుతున్న యాజమాన్యాలపై జిల్లా రవాణా అధికారి చర్యలు తీసుకుని వెంటనే వాటి పర్మిషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రవి, పిడిఎస్ యూ డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, లింగన్న, తదితరులు పాల్గొన్నారు.



# అఖిల భారత రైతు కూలి సంఘం వర్ధిల్లాలి

**పాలకీడు, విశాలభారతి:** గరిడేపల్లి మండలంలోని వెలిదండ గ్రామంలో అఖిలభారత రైతుకూలీ సంఘం సభ్యత్వాలు చేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం డివిజన్ అధ్యక్షుడు మేకల కనకారావు పాల్గొని మాట్లాడుటూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ పార్టీకి అనుబంధ సంఘాలలో ఒకటైన అఖిలభారత రైతుకూలీ సంఘం నిరంతరం రైతుల సమస్యల పట్ల అలాగే కూలీల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తూనే ఉందన్నారు. అఖిల భారత రైతు కూలి సంఘం రైతులు ఎదుర్కొంటున్నటువంటి అనేక సమస్యల పట్ల అంటే రైతులకు కల్తీ లేనీ ఎరువులు విత్తనాలు సబ్సిడీపై అందించాలని అలాగే నాణ్యమైన విత్తనాలను అందించాలని అలాగే కూలి రేట్ల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసి కూలి రేట్లు పెంచుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అలాగే కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలు ఏదైతే ఉన్నాయో వాటికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్వహించిన ఘనత మన రైతుకులి సంఘానికి ఉందని కనకారావు పేర్కొన్నారు. రైతు కూలి సంఘం దేశవ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని రైతు సంఘాలను ఐక్యం చేసి 13 నెలలపాటు ఉద్యమించి మోడీ ప్రభుత్వాన్ని మెడలు వంచి రైతుల కొరకు తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనకకు తీసుకునేలా చేసిన పోరాటంలో అఖిల భారత రైతు సంఘం అగ్రభాగాన నిలిచిందన్నారు. కార్యక్రమంలో రైతు కూలి సంఘం నాయకులు వల్లభదాసు లచ్చయ్య, వల్లపు దాసు కొమరయ్య,వల్లపు దాసు నాగయ్య,మల్లమ్మ,సంధ్య, కళ్యాణి, సువార్త, లక్ష్మి,వెంకటమ్మ, వెంకటయ్య, సరోజన,స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.



# రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

**నూతనకల్, విశాలభారతి:** ఖరీఫ్ సీజన్ లో రైతాంగం ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని నూతనకల్ మండల నాయబ్ తహసిల్దార్ కు అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యులు సుంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ లో రైతాంగానికి సరిపడా విత్తనాలు, ఎరువులు,పురుగు మందులు అంద చేయాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఇప్పటికే మార్కెట్ లోకి విచ్చలవిడిగా కల్తీ విత్తనాలు ఉన్నాయని వీటిని అరికట్టడంలో ప్రభుత్వం, అధికారులు వైఫల్యం చెందారని, కల్తీ నివారణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని విమర్శించారు. సన్న వరి ధాన్యానికి మాత్రమే బోనస్ చెల్లిస్తామని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించడం సరికాదన్నారు. రైతులు ఉత్పత్తి చేసిన అన్ని రకాల పంటలకు బోనస్ ఇవ్వాలని, పాత బ్యాంకు రుణాలను మాఫీ చేసి కొత్త బ్యాంకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల పంటలకు ప్రభుత్వమే భీమా సౌకర్యం కల్పించి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చిల్పకుంట్ల పార్టీ గ్రామ కార్యదర్శి దగ్గుల మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ జటంగ వీరమల్లు ,సౌనయ్య,గడ్డం పాపయ్య, ఐ ఎఫ్ టి యు నాయకులు దేవేందర్ ,వెంకన్న, సైదులు, దాసు తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశం వైపు రైతన్న చూపు

- సీజన్ ఆరంభంలోనే కలిసి రాని కాలం
- కలవరపడుతున్న అన్నదాత

**మణుగూరు, విశాలభారతి :** ఈ సీజన్‌లో సాధారణం కన్నా అధిక వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ శాస్త్రవేత్తలు అంచనా వేసినా.. జిల్లాలో మాత్రం ఆశించిన స్థాయిలో వానలు కురవడంలేదు. నగరాల్లో మాత్రం భారీగా వర్షం కురుస్తుంది, గ్రామీణ ప్రాంతాల్లో కనీస వర్షపాతం ఉండడంలేదు. వాసకాలం వచ్చినా మబ్బులే తప్ప చినుకు జాడలేదు. ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విభిన్న వాతావరణం నెలకొంది. అటు వ్యవసాయానికి అవసరమైన వర్షాలు కురుపకపోవడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. ఫలితంగా వానకాలం సీజన్ పనులు నేటికీ ఊపందుకోలేదు. ఇంకా చాలామంది రైతులు విత్తనాలు వేసే సాహసం చేయలేక, పునరాలోచనలో పడ్డారు. ఇప్పటికే విత్తనాలు వేసిన వారు ఆందోళన చెందుతున్నారు. సీజన్ ప్రారంభంలోనే కాలం కలిసి రాకపోవడంతో జిల్లా రైతాంగం కలవరపడుతున్నది. అసలైన తొలకరి పలకరింపు కోసం రైతులు అశగా ఎదురుచూస్తున్నారు. గతేడాది జూన్ లో ఒక మోస్తారుగా వర్షాలు పడ్డాయి. ఆరంభంలోనే వరుణుడు కొంత కరుణించడంతో రైతులు ఉత్సాహంగా ఖరీఫ్ సాగు పనులు చేపట్టారు. కానీ ఈ ఏడాది వరుణుడి జాడ కనిపించడం లేదు. సగం కాలం గడిచిన నైరుతి రుతుపవనాల ప్రభావం ఎక్కడా కాన రావడం లేదు. వర్షాలతో చల్లబడాల్సిన వాతావరణం భానుడి భగ భగాలతో మండిపోతుంది. ఏప్రిల్, మే నెలల్లో సూర్య ప్రతాపంతో అల్లాడిన ప్రజలు, జూన్, లో వర్షాలతో కొంత సేద తీరవచ్చని, ఆశించారు. కానీ అది నిరాశ అవుతోంది, దట్టమైన మబ్బులు పడుతున్నా, గాలి దుమారంతో కూడిన



చిరుజల్లులే పడుతున్నాయి తప్ప ఇప్పటివరకు భారీ వర్షం నమోదైన దాఖలు లేవు. అయితే రోజురోజుకు ఉష్ణోగ్రతలు మళ్లీ పెరుగుతున్నాయి. మండే ఎండలకు ఉక్కపోత తోడవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు పెరగడమే కాక రాత్రిపూట కూడా వాతావరణం వేడి గానే ఉంటుంది. జూన్ తొలి వారంలోనే వర్షాలు ప్రారంభమై, రెండో వారం నాటికి వాతావరణం పూర్తిగా చల్లబడాలి. కానీ ఇప్పటికీ సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తూనే ఉన్నాడు. జిల్లాలో మరో వారం రోజుల పాటు ఇవే ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని వాతావరణం శాఖ హెచ్చరించడంతో ఆందోళన చెంచుతున్నారు.



# ఆర్థిక సాయం చేసిన గుత్తా అమిత్ రెడ్డి

**చిట్యాల, విశాలభారతి:** ఉరుమడ్ల గ్రామానికి చెందిన దుబ్బ గోపాల్, జనపాల మహేష్, ఆశీర్వాదం, మర్రి యాదయ్య లు ఇటీవల అనారోగ్యంతో ఆసపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.వారికి గుత్తా మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి 25వేల రూ.లని వారికి పంపించడం జరిగింది. ఈ నగదును కాంగ్రెస్ నాయకులు వారిని పరామర్శించి అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కొనేటి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు,పోలగోని స్వామి, సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు,సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్ధన్, జనపాల శ్రీను, బొడ్డు శ్రీను, కురుపటి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పంట రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలను ఇవ్వాలి

- రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను సబ్సిడీపై అందించాలి
- కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి జి సుక్ర

**గార్ల ,విశాలభారతి:** రైతులు తీసుకున్న అన్ని రకాల రుణాలను తక్షణమే చేయాలి కొత్త రుణాలను అందించాలి రైతులకు సరిపడా నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వం సబ్సిడీపై అందించాలని నకిలీ విత్తనాలు ఎరువులను అరికట్టాలని అఖిల భారత రైతు కూలి సంఘం గార్ల మండల కమిటీ ఆధ్వర్యంలో అఖిల భారత రైతుకులి సంఘం గార్ల మండల కమిటీ అధ్యక్షులు సూత్రపు మనోహర అధ్యక్షతనసదస్సు జరిగింది. ఈ సదస్సులో జిసక్రు ప్రసంగిస్తూ మేము అధికారంలో వస్తే ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని ఇచ్చిన హామీలను తక్షణమే నిలబెట్టుకోవాలని వాటి అమలుకు కృషి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని గ్రామాలలో కొన్ని చోట్ల ఇప్పటికే వ్యాధులతో బాధపడుతున్నారని వైద్యా అధికారులు ముందుగానే గ్రామాలలో పారిశుధ్యం పనులు చేయించుతూ వైద్య శిబిరాలు పెట్టి ప్రజలకు వైద్యాన్ని అందించాలని ఆయన కోరారు. ఈ సదస్సులో ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి మట్టపల్లి వీరభద్రం, మాలోతు మానియా, నాయకులు సిద్దబోయిన మంగయ్య, ఇస్లావత్ భద్రాజి, బానోత్ మంగీలాల్, తదితరులు పాల్గొన్నారు.



# బొగ్గు గనుల వేలాన్ని ఉప సంహారించుకోవాలి

**సూర్యాపేట, విశాలభారతి**: బీజేపీ ప్రభుత్వం మాడోసారి అధికారం చేపట్టిన తర్వాత దేశంలోని బొగ్గు బావులను ప్రయివేట్ చేసేందుకు వేలం ప్రక్రియను రద్దు చేయాలని సీఐటియు సూర్యాపేట జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు జిల్లా కేంద్రంలో సీఐటియు రాష్ట్ర కమిటి పిలుపు ధర్నా కార్యకర్తలు నిర్వహించారు.ఈ సందర్భంగా నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రజల భాగస్వామ్యం తో ప్రభుత్వ రంగ సంస్థలను అభివృద్ధి జరిగిందని ఆన్నారు. ఫలితంగా సింగరేణి విద్యుత్తు ఉత్పదన లో కూడా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. దేశ ఆర్థిక స్వావలంబన లో సింగరేణి ఉద్యోగులు, కార్మికులు ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలుస్తున్నారని అన్నారు. వేలాది మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని అన్నారు. 2014 లో అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ను ప్రయివేట్ చేయటం వలన నిరుద్యోగులకు ఉద్యోగాలు రావటం లేదన్నారు. రిజర్వేషన్ విధానం అమలు కాక పోవటం వలన బడుగు, బలహీన వర్గాలకు నష్టం జరుగుతుందని అన్నారు. సింగరేణి బొగ్గు గనులను కాపాడేందుకు జరిగే పోరాటలలో అభ్యుదయ వాదులు, మేధావులు, కార్మికులు, కలసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యం. రాంబాబు. శ్రామిక మహిళా కన్వీనర్ చెరుకు యాకలక్ష్మి, జిల్లా కమిటి సభ్యులు మేకనబోయిన శేఖర్, వల్లపు దాసు సాయి కుమార్ ప్రజా సంఘాల నాయకులు కోట గోపి, వేల్పుల వెంకన్న, వీరబోయిన రవి, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**శాలిగౌరారం, విశాలభారతి:** వల్లాల గ్రామనికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుమలగిరి మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వల్లాల గ్రామ శాఖ అధ్యక్షులు జంగిలి మారయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం డైరెక్టర్ కంచుగట్ల సైదులు,మాజీ డైరెక్టర్ జలంధర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కొత్త శంకర్ రెడ్డి,గోలి లింగారెడ్డి,కారింగుల సైదులు,దాసరి శ్రీశైలం,దాసరి శ్రీదర్ .ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి ,మాజీ సర్పంచ్ షేక్ ఇంతియాజ్ , కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏకశిల పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

- విద్యా శాఖ అదేశాలు భేఖాతర్ ఏకశిల యాజమాన్యం
- ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు



**మహబూబాబాద్, విశాలభారతి:** ప్రభుత్వ, విద్యా శాఖ అధికారులు నిబంధనలను పట్టించుకోని ఏకశిల పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షులు శివలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ, ఎల్ ఎస్ఓ ఆధ్వర్యంలో అక్రమంగా పుస్తకాలు అమ్ముతున్న ఏకశిల పాఠశాల పుస్తకాలను అమ్ముతున్న గదిలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. డీఈఓ గారు నిన్ననే పత్రిక ప్రకటన ఇచ్చిన ఏమాత్రం లెక్కచేయకుండా పుస్తకాలు అమ్ముతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మహబూబాబాద్ జిల్లాలో కనీసం విద్యా శాఖ చర్యలు తీసుకోవడం లేదు అని అన్నారు. పాఠశాల యాజమాన్యం పుస్తకాలతో పాట స్టేషనరీ, టైలు, యూనిపాం అమ్ముతున్న డీఈఓ ఏమాత్రం స్పందించడం లేదు అన్నారు. మహబూబాబాద్ జిల్లా విద్యాలో వెనుకబాటు తనానికి ఇలాంటి డీఈఓ లే కారణం అని అన్నారు. ఎన్ని సార్లు సమస్యలు చెప్పిన మమూళ్ల మత్తులో విద్యా శాఖ అధికారులు ఉన్నారని మండిపడ్డారు. ఇప్పటికైన అధికారులు స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా మహబూబాబాద్ డి ఈ ఓ మీద నిరసనలు తెలియజేస్తామని హెచ్చారించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగులోత్ సూర్య ప్రకాశ్, గందసిరి జ్యోతి బసు, బానోత్ సింహాద్రి, రాకేష్, వీరెందర్ తదితరులు పాల్గొన్నారు.



# కుమారకి నివాళులర్పించిన నాయకులు

**చిట్యాల, విశాలభారతి:** పెద్దకాపర్తి గ్రామంలో గుండెబోయిన కుమార (60) అనారోగ్యంతో మరణించారు. మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం కుమార కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం 5వేల రూ.ల ఆర్థిక సాయం అందజేశారు. అయన వెంట నూతి వెంకటేశం,తెల్సూరి సైదులు, ఏర్పుల యాదయ్య, గుండెబోయిన నరసింహ, కాటం గణేష్, భైరవోని విజయ్, గుండెబోయిన మహేష్, గుండెబోయిన మచ్చగిరి, నూతి గణేష్, గోలి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# అలుపెరగని యువ నాయకుడు

- అన్యాయాన్ని ఎదిరించే శౌర్యం
- కాసులకు అమ్ముడుపోని యువకుడు
- డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కే స్ఫూర్తి అంటున్న బోడ రమేష్

**పినపాక, విశాలభారతి :** నియోజకవర్గంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ వైపే నక్క దారిలో వెళ్లి చేరడం, ఫోటోలకు ఫోజులు ఇవ్వడం, డబ్బులు సంపాదించడం, ఏదో ఒక బైకో, కారో కొనుక్కొని హుందాగా ఉంటూ ఆ నాయకులకు భజనలు చేస్తూ కాసుల కోసం మంచాలు వేసి కాంట్రాక్టులు దక్కించుకుని ఎదిగిన వారే ఎక్కువగా ఉన్నారు. కానీ వీటన్నిటికీ భిన్నంగా న్యాయం వైపు అడుగులు వేస్తూ ప్రజల సమస్యలను తమ సమస్యలుగా నిత్యం ప్రజల వెంటే ఉంటూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపుని సంపాదించుకుంటూ తన జీవితాన్నే కాంగ్రెస్ పార్టీకి అంకితం చేసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఆసక్తి, ఇష్టం పెరిగి కాంగ్రెస్ పార్టీ వైపే అడుగులు వేశాడు ఒక యువకుడు, పినపాక మండలం దుగినేపల్లి గ్రామానికి చెందిన బోడా రమేష్ తను వృత్తిపరంగా మండలంలో ఒక ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పని చేస్తూ మరోపక్కన నిత్యం ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ అన్నివేళలా కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ ప్రజల అభిమానాలను చూరగొంటున్నాడు.



# మంగపతి రావును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**మరిపెడ, విశాలభారతి:** డోర్నకల్ నియోజకవర్గం సీనియర్ నాయకులు మంగపతి రావును స్టంటు మార్పిడి గురించి తెలుసుకొని సూర్యాపేట లో వాళ్ల సోదరి ఇంటికి వెళ్లి డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్య నాయక్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.



# రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

**మణుగూరు, విశాలభారతి:** రైతులకు వెంటనే రుణమాఫీ చేసి కొత్త రుణాలు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. శనివారం శ్రామిక భవనంలో ఉప్పతల నరసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తక్షణమే మహిళలకు 2500 బ్యాంకు ఖాతాలో జమ చేయాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో నిర్లక్ష్యం కారణంగానే బిజెపికి బలం పెరిగిందన్నారు. నిరుద్యోగులకు భృతి ఇస్తామన్న ప్రభుత్వం అమలు చేయలేదన్నారు కొత్త ఉద్యోగాలు ఇవ్వడంలో కూడా విఫలమైందన్నారు రైతు రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. కొత్త రుణాలు అందించాలని, రైతు భరోసాని వెంటనే ప్రవేశపెట్టి రైతులను ఆదుకోవాలని అన్నారు. కౌలు రైతులకు,వ్యవసాయ కూలీలకు ఇస్తామన్న పథకాలు వెంటనే అమలు చేయాలన్నారు. రైతులకు అందుబాటులో విత్తనాలు ఎరువులు, పురుగుమందులు ఇబ్బందులు లేకుండా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాకాలంలో సీజన్ వ్యాధుల ప్రమాదం నుండి ప్రజలను రక్షించేందుకు ఆసుపత్రులలో అందుబాటులో వైద్యులు మందులు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు గ్రామీణ , పట్టణ ప్రాంతాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోడిశాల రాములు, సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల లెనిన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి పీఎస్ సందర్శించిన డీసీపీ

**పాలకుర్తి, విశాలభారతి:** పాలకుర్తి పోలీస్ స్టేషన్ ను శనివారం జనగామ కొత్త డీసీపీ రాజమహేంద్ర నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్లోని రికార్డులను పరిశీలించారు. అనంతరం పాలకుర్తి పట్టణ రాజీవ్ చౌరస్తాలో పర్యటించి ట్రాఫిక్ నిబంధనలు గురించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, పాలకుర్తి ఎస్ఐ ప్రసన్న కుమార్, ఎస్సై లింగారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మణుగూరులో పడకేసిన పారిశుధ్యం

- మున్సిపాలిటీ అధికారుల జాడెక్కడ..?

**మణుగూరు, విశాలభారతి:** మున్సిపాలిటీ పరిధిలో 2011 లెక్కల ప్రకారం 32వేల 65 మంది నివసిస్తున్నారు.2024 సంవత్సరం వరకు చూస్తే ఆ జనాభా 45 వేల పైచీలుకు ఉన్నట్లుగా తెలుస్తుంది.ఈ మున్సిపాలిటీలో 22 వార్డులుగా విభజించబడి ఉంది. మణుగూరు పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న కొత్త కొండాపురం, బెస్తగూడెం అన్నారం, కమలాపురం,చిన్నరాయిగూడెం గ్రామాలు కూడా మున్సిపాలిటీలోనే కొనసాగుతున్నాయి.ఈ గ్రామాల్లో అత్యధికంగా ఆదివాసీలే జీవిస్తున్నారు. ఈ మున్సిపాలిటీకి ఎన్నికలు జరగక సుమారు 18 సంవత్సరాలు కావస్తున్నాయి.ఈ మున్సిపాలిటీ లో పరిపాలనాపరంగా ప్రజాప్రతినిధులు లేక అభివృద్ధి కుంటుబడి ఉంది.ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో అధికారులదే ఆడిందే ఆట పాడిందే పాటగా ఉంటుంది.అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉంది.ఈ



మున్సిపాలిటీకి సంవత్సరానికి కోట్ల రూపాయలు వస్తున్నప్పటికీ అభివృద్ధి మాత్రం శూన్యం.పారిశుధ్య పనులు సక్రమంగా జరగక గ్రామాల్లో పట్టణంలో ఎక్కడ వేసిన చెత్త అక్కడే దాపరించి ఉంది. పేరుకే మున్సిపాలిటీ అభివృద్ధి మాత్రం శూన్యంగా ఉంటుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.



## పాడి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్

- జడ్చర్ల- కోదాడ ప్రధాన రహదారిపై రైతుల ధర్నా

**కల్వకుర్తి విశాల భారతి** పాడి రైతుల సమస్యలు పరిష్కరించి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం జడ్చర్ల కోదాడ ప్రధాన రహదారిపై బిజెపి ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి హాజరై రైతులనుద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడి రైతులకు రావలసిన పాల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ.80 నుంచి 90కోట్లు అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా రూ. 20 కోట్లు పాడి బిల్లులు బకాయిలు ఉన్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి పాలమూరు రైతుల సమస్యలు తీర్చాలని హితవు పలికారు. అనంతరం తాసిల్దార్ చెన్న కిష్టప్పకు పలు రైతుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఊరుకొండ మండల అధ్యక్షులు ఆంజనేయులు, సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**సైదాపూర్, విశాల భారతి** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంత సుధాకర్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులందరికీ గడువులోగా ఏకాకాలంలో రెండు లక్షల రుణ మాఫీ చేయాలని మంత్రి మండలి నేపాథ్యంలో పాలాభిషేకం నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవులు, రవీందర్,కిష్టయ్య, సారబుడ్ల రాజిరెడ్డి, మల్లయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## చెరువు కట్టపై గుంతలు పూడ్చిన రైతులు

**సైదాపూర్, విశాల భారతి** నాగల చెరువు కట్ట పై గుంతలమయంగా మారడంతో స్థానిక రైతులు మట్టి పోయించి గుంతలను పూడ్చారు. వివరాల్లోకి వెళితే.. సైదాపూర్ మండలంలోని సోమరం గ్రామంలో నాగుల చెరువు కట్టపై గుంతలమయంగా మారింది. దీంతో రైతులు, వాహనదారులు ఇబ్బందికి ఎదుర్కొంటున్నారు. గమనించిన స్థానిక రైతులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేకపోవడంతో గ్రామానికి చెందిన వీరస్వామి,వెంకటేష్,మొగిలి,రవి, తదితరులు కట్టపై ఏర్పడ గుంతలను మట్టితో పూడ్చారు. రైతులు చేసిన సామాజిక సేవను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్ అభినందించి, కట్ట మరమ్మతులు పై మంత్రి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు.



## సొంత డబ్బులతో మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణం

- కార్యకర్తలను అభినందించిన డిసిసి అధ్యక్షుడు మానాల

**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరు ప్రజలకు కావాల్సిన పనులను చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి కోరారు. శనివారం భీమ్‌గల్ మండలం దేవక్కపేట్ గ్రామంలోని హరిసింగ్ నాయక్ తండాలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంత డబ్బులతో మినీ వాటర్ ట్యాంక్ ను నిర్మిస్తున్నారు. దానికి ఆయన శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని ఆలోచించి సొంత డబ్బులతో మినీ వాటర్ ట్యాంక్ ను నిర్మించడాని చూసి ఆయన అభినందించారు. అదేవిధంగా మిని ట్యాంక్ నిర్మాణంలో పాలుపంచుకున్న డిసిసిబి చైర్మన్ రమేష్‌రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ అరికెల్ల సాయిలు, మండల జనరల్ సెక్రెటరీ మాలావత్ రవి, శ్రావణ్, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ఉర్దూ అకాడమీ చైర్మన్‌ను కలిసిన కాంగ్రెస్ యువ నాయకులు



**బాల్కొండ,విశాలభారతి:** ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ గా ఎన్నికైన తాహెర్ బిన్ హందన్ ను భీమ్‌గల్ మండలం కాంగ్రెస్ యువ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దైడి సురేష్,సయీద్ నవీద్ భాయ్,మొహమ్మద్ జుబైర్,జిషన్, వదూద్,నదీమ్ పాల్గొన్నారు.

## అసౌకర్యాల సంత.. ప్రజల చింత

- రోడ్లపైనే కొనసాగుతున్న వైనం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**భీమదేవరపల్లి విశాల భారతి** మండలంలోని ముల్కనూర్ గ్రామ పంచాయతీకి ఆదాయ వనరులుగా నిలుస్తున్న వారసంతల్లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. స్థలాలు, షెడ్లు లేక రోడ్లకు ఇరువైపు లా తాత్కాలిక డేరాలు వేసుకొని దుకాణాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. వ్యాపారుల నుంచి పన్నులు వసూలు చేస్తున్నా కనీసం తాగునీరు. మరుగుదొడ్లు, మూత్రశాలలు వంటి సౌకర్యాలు కూడా కల్పించడం లేదు. అంతరాయం కలుగుతుంది అని మహిళలు వాపోయారు.

**సరిపోని స్థలాలు.. సౌకర్యాలు కరువు..**

సంత కోసం ఉన్న ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైనట్లు ఆరోపణలున్నాయి. సంత నిర్వహణకు స్థలం లేకపోవడంతో రోడ్లకు ఇరువైపుల వ్యాపారాలు కొనసాగుతున్నాయి.వార సంతతో ఏటా పంచాయతీకి ఆదాయం సమకూరుతుంది. సంతను దక్కించుకున్న గుత్తేదారు కూడా వ్యాపారుల నుంచి రూ.30 నుంచి రూ. 50,100 వరకు రుసుం వసూలు చేస్తున్నారు. కానీ సదుపాయాలు మాత్రం కల్పించడం లేదని చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



**సౌకర్యాలు కల్పిస్తాం**

వారసంతలో మరుగుదొడ్లు నిర్మించడానికి అధికారులకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరు కాగానే మరుగు దొడ్లు నిర్మిస్తాం. వారసంతలో వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నాం అని పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణ చందర్ అన్నారు.

## ఎల్ఓసి అందజేసిన ముత్యాల సునీల్ కుమార్



**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం మెండోర మండలం సావెల్ గ్రామానికి చెందిన సుగుణ అనారోగ్యంతో బాధపడుతూ హైదారాబాద్ లోని నిమ్స్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్నారు. ఆమె వైద్య ఖర్చుల సహాయం కొసం బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ని సంప్రదించారు.వేంటనే ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 2లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించి,ఎల్ఓసి కాపిని సంబంధిత కుటుంబ సభ్యులు అందజేశారు. ఆపదలో ఉన్న సమయంలో ఎల్ఓసిని మంజూరు చేయించిన ముత్యాల సునీల్ కుమార్ కి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## సుందరగిరి వారసంతను రూ.3.03 లక్షలకు కైవసం

- పోటా పోటీగా వేలంలో పాల్గొన్న 13మంది..

**చిగురుమామిడి, విశాల భారతి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ వారసంత వేలంపాటను 3లక్షల 3వేలకు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కు చెందిన ఐలేని కిషన్ రెడ్డి శనివారం కైవసం చేసుకున్నారు. సుందరగిరి గ్రామంలో ప్రతి శుక్రవారం జరిగే,మేకల వారసంతా టెండర్ ను సుందరగిరి స్పెషల్ ఆఫీసర్, మండల తహసీల్దార్ ఇప్ప నరేందర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో వేలంపాట నిర్వహించాగా వేలం పాటలో 13మంది పోటాపోటీగా పాల్గొన్నారు.ఐలేని కిషన్ రెడ్డి టెండర్ దక్కించుకోగా వారికీ రసీదును అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే టెండర్ ను రద్దు చేస్తామని,నిబంధనలకు లోబడి వారసంతను విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్,ఎంపీఓ శ్రవణ్ కుమార్, ఎంపీటీసీ సభ్యులు మెడబోయిన తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



## వీరనాగమ్మ గుడి నిర్మాణానికి ఎంజెర్ ఆర్థిక సహాయం

**కల్వకుర్తి విశాల భారతి** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఊరుకొండ మండలం రాచాలపల్లి గ్రామ పర్యటనలో వీర నాగమ్మ గుడి నిర్మాణానికి సహకరిస్తానని ఇచ్చిన మాట ప్రకారం బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం ఊరుకొండ మండల కేంద్రంలో గుడి నిర్మాణ కమిటీ సభ్యులు జల్లా చెన్నయ్య, మాడుగుల రాములు, మాడుగుల చంద్రయ్య, శాంతయ్య లకు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎంజెఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.



## మంత్రి సహకారంతో మత్స్యకారుల అభివృద్ధి కోసం కృషి చేస్తా

- పెసరు కుమారస్వామి ముదిరాజ్

**సైదాపూర్, విశాల భారతి** కరీంనగర్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులుగా పెసర కుమారస్వామి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వారిని వెన్నంపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులు శనివారం సంఘ భవనంలో షాలువాతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన పెసరు కుమారస్వామి ముదిరాజ్ మా సంఘం అధ్యక్షుడు కావడం మాకు సంతోషదాయకంగా గర్వకారణంగా ఉందన్నారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు పెసరు కుమారస్వామి ముదిరాజ్ మాట్లాడుతూ వెన్నంపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులు కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు, వెన్నంపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అభివృద్ధి తోపాటు జిల్లాలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు మత్స్యకారుల సంక్షేమ కోసం హుస్నాబాద్ శాసనసభ్యులు బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ సహకారంతో తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వెన్నంపల్లి మత్స పారిశ్రామిక సహకార సంఘ ఉపాధ్యక్షులు నెల్లి శ్రీనివాస్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పెసరు కొమురయ్య ముదిరాజ్, కుల సంఘం అధ్యక్షులు రేగుల సమ్మయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి :** యాచారం మండలంలోని నందివనపర్తి , నానక్ నగర్ , మేడిపల్లి గ్రామాల్లో , 11 కేవీ ఇండస్ట్రియల్ ఏరియా పరిధిలో నేడు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ అధికారి సందీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ తీగలకు తగిలే చెట్ల కొమ్మలు తొలగించు కార్యక్రమం ,మరమత్తులు నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 6 గంటల వరకు నజ్దిక్ సింగారం గ్రామంలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు దీనికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## పాలకేంద్రం అధ్యక్షుడిగా మారుపాక రాజు ఎన్నిక

**సైదాపూర్, విశాల భారతి:** కరీంనగర్ డెయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్ రావు సహకారంతో పాల కేంద్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకొస్తానని అధ్యక్షులు మారుపాక రాజు తెలిపారు. శనివారం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఎగ్లాస్పూర్ గ్రామ పాలకేంద్రం ఎన్నికలు రూట్ సూపర్వైజర్ తొంట ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షులుగా మారుపాక రాజు 10వసారి ఎన్నిక కాగా, డైరెక్టర్లుగా తాడవేణి రమేష్, తాడవేణి చిన్న రమేష్ లు ఎన్నికయ్యారు. మరోసారి అధ్యక్షుడిగా మార్పక రాజు ఎన్నిక కావడం పట్ల పాల ఉత్పత్తిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రాజు మాట్లాడుతూ పాలఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా కరీంనగర్ డెయిరీ చైర్మన్ రాజేశ్వర్ రావు అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారని, వారి సహకారంతో బోర్డు డైరెక్టర్ గాఉంటూ మరింత ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సంతపురి కార్తీక్ రెడ్డి, మర్రి సంపత్, మర్రి తిరుపతి, బొల్లవేణి సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## మూడు నెలల క్రితం అదృశ్యం..!

- ప్రియుడే హత్య చేసి పూడ్చి పెట్టిన వైనం
- పోలీసుల నిర్లక్ష్యం వల్లే

**షాబాద్, విశాల భారతి** మూడు నెలల క్రితం అదృశ్యమైన మహిళ హత్యకు గురైన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మృతురాలి బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం షాబాద్ గ్రామానికి చెందిన తోంటు సంతోష(30) ఈ ఏడాది ఏప్రిల్ 7వ తేది నుండి కనిపించకుండాపోయింది. ఆమె కుమారుడు సంతోష్ పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పట్లో పోలీసులు మహిళ అదృశ్యం కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా పరూట్నగర్ మండలం హాజిపల్లి గ్రామానికి చెందిన సత్తయ్య అనే వ్యక్తితో ఆమెకు గత రెండు సంవత్సరాలుగా అక్రమ సంబంధం ఉన్నట్లు తెలిసింది. అతడిని అదుపులో తీసుకువచ్చి పోలీసులు తమదైన శైలిలో విచారణ చేయగా అసలు విషయం బయపడింది. షాబాద్ మండలం బోనగిరిపల్లి సమీపంలో ఉన్న కొల్లబోరాబ్ అనే వెండర్లో సత్తయ్య వాచ్మెన్‌గా పనిచేస్తున్నాడు. అప్పటికే సత్తయ్యకు, సంతోషకు అక్రమ సంబందం కొనసాగుతుంది. అయితే సంతోషకు వేరే వ్యక్తులతో కూడా అక్రమ సంబంధం ఉందని అనుమానించిన సత్తయ్య మార్చి 28న రాత్రి 8 గంటలకు డ్యూటీ చేస్తున్న సమయంలో అక్కడికి వచ్చిన సంతోషతో గొడవపడ్డాడు. అదే క్రమంలో పక్కనే ఉన్న కర్రతో సంతోష తల, శరీరంపై గట్టిగా కొట్టడంతో ఆమె అక్కడికక్కడే చనిపోయింది. ఆపై ఆమె మృతదేహాన్ని పక్కనే ఉన్న వరద కాల్వలో గుంత తీసి పాతిపెట్టాడు. ఆపై అక్కడ నుంచి పరారయ్యాడు. అయితే శనివారం అడిషనల్ డీజీపీ విజయకుమార్ నేతృత్వంలో షాబాద్ తహసీల్దార్ అన్వర్ సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీయించి.. పోసుమార్థం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు. నిందితుడు సత్తయ్యను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు.

**నిందితుడిని పోలీసులు పట్టుకోలేదు.. మేమే పట్టించాం :**

మృతురాలి బంధువులు గత మూడు నెలలుగా కనిపించకుండా పోయిన సంతోష ఆచూకీ కోసం షాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసిన్నట్లు తెలిపారు. ఈ విషయమై పలుమార్లు పోలీస్ స్టేషన్‌కు వస్తే తమను పట్టించుకోలేదని ఆమె బంధువులు ఆరోపించారు.



## ఆర్టీసీ బస్ సౌకర్యం పట్ల మంత్రికి ధన్యవాదాలు

- జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్

**చిగురుమామిడి, విశాల భారతి:** చిగురుమామిడి మండలంలోని లంబాడి పల్లె గ్రామానికి ఆర్టీసీ బస్ సర్వీస్ ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ మాట్లాడుతూ లంబాడిపల్లె గ్రామం నుండి ముల్కనూర్ మోడల్ స్కూల్ కు దాదాపు 25 మంది విద్యార్థులు వెళుతుంటారని, చిగురుమామిడి బస్టాండ్ నుండి దాదాపు 2 కీ.మీ నడిచి వెళ్లడం ఇబ్బందిగా ఉండేదన్నారు. కుక్కలు, కోతుల బెడదా ఉండేదన్నారు. ఇట్టి విషయాన్ని గ్రామస్తులు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లగా సమస్య పట్ల సానుకూలంగా స్పందించి ఆర్టీసీ అధికారులకు చెప్పగానే అధికారులు యుద్ధ ప్రాతిపదికన రెండు రోజుల్లో బస్ సౌకర్యం కల్పించారన్నారు. పిల్లల సమస్య పట్ల సానుకూలంగా స్పందించి బస్ సౌకర్యం కల్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ అధికారులకు కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిటమల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# బస్తీ పర్యతీస్తు,ప్రజల సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్యే

- **త్వరగా సమస్యలు పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశం**

**విశాలభారతి, కంటోన్మెంట్ :**కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని బస్తి పర్యటనల కార్యక్రమంను నిర్వహించిన స్థానిక శ్రీ గణేష్ ప్రజా సమస్యలను తెలుసుకున్నారు.అందులో భాగంగా వార్డు 2 కట్ట మైసమ్మ కృష్ణ నగర్ లో డబుల్ బెడ్ రూమ్ కట్టడాలను సందర్శించారు. ఫనులు పూర్తి కాకుండానే నిలిచిపోయిన కమ్యూనిటీ హాలును త్వరలోనే పూర్తి చేస్తామని చెప్పారు.అర్హులైన వారికి కొత్త పెన్షన్స్,డబుల్ బెడ్ రూమ్ అందిస్తామని... సికింద్రాబాద్ తాసిల్దార్ పండు నాయక్ తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మురుగునీరు, తాగునీరు వేరు చేసే ప్రక్రియ, డ్రైనేజీ పొర్లి పొంగడం సమస్యపై శానిటైజేషన్ సానిటరీ సూపర్డెంట్ మహేందర్ తో టెలిఫోన్ లో మాట్లాడి శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. విద్యుత్ విభాగం ఏఈ అర్చితా రెడ్డి తో విద్యుత్ అంతరాయంలేకుండా చూడాలని,అర్హులైన వారికి 200 ఉచిత విద్యుత్ యూనిట్లు అందేలా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయులు,శ్రీనివాసు ముప్పిడి గోపాల్, సాంసంగ్ రాజ్, బాలరాజ్, మల్లేష్ యాదగిరి,నాగేష్,కరీం, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ హైదర్ తదితరులు పాల్గొన్నారు..

**క్రైస్తవుల సమస్యలు పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు వినతి పత్రం**

కంటోన్మెంట్ లోని క్రైస్తవ సంఘం అవసరాలు, సమస్యలు పరిష్కారం చేయాలని సికింద్రాబాద్ కంటోన్మెంట్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శ్రీ గణేష్ కు వినతి పత్రం అందజేశారు. సమాధుల విషయంలో, సమాధులు రక్షణ శాఖ ఆధీనంలో ఉన్నాయని, స్వతంత్ర చర్చిలకు వీటిని ఉపయోగించడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. కంటోన్మెంట్ పరిధిలో ఒక మహిళా డిగ్రీ కాలేజ్,నీటి సదుపాయాలు కావాలని కోరారు. శ్రీ గణేష్ మాట్లాడుతూ మన ప్రజా పాలన, ప్రభుత్వంతో చర్చలు జరిపి కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమాధుల విషయంలో సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరిస్తానని కృషి చేస్తాని స్పష్టం చేశారు .ఈ కార్యక్రమంలో పాస్టర్ల ఫెలోషిప్ సంఘం సభ్యులు పాల్గొన్నారు...

**కంటోన్మెంట్ పరిధిలోని జిమ్ సెంటర్ ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్.**

నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్ సెంటర్ ను శ్రీ గణేష్ ప్రారంభించారు.శ్రీ గణేష్ మాట్లాడుతూ ప్రతిరోజూ వ్యాయామం చేయడం వలన శారీరకంగా, మానసికంగా ఎంతో మేలు కలుగుతుంది స్పష్టం చేశారు. పెద్దలు రోజు వ్యాయామం చేయడంతోపాటు పిల్లలకు చిన్నప్పటి నుంచి వ్యాయామం అలవాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షులు,బస్తీ వాసులు, కాంగ్రెస్ నాయకులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# సాగునీరు అందించడంలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

- **విద్య, వైద్యం, ఆరోగ్యం, సాగునీటిపై జిల్లా యంత్రాంగంతో సమీక్ష**

**వనపర్తి విశాల భారతి:** జిల్లాలోని రైతులకు సాగునీరు ఇవ్వడానికి అధికారులు తమకు ఉన్న పూర్తి అధికారాలను ఉపయోగించుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్ & పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. శనివారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తో కలిసి విద్యా, వైద్య, విద్యుత్, నీటిపారుదల శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

**విద్యా శాఖ**

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ విధులకు సమయానికి హాజరు కావాలని, ఉపాధ్యాయుల హాజరుపై జిల్లా విద్యాధికారి, లేదా మండల విద్యాధికారి తప్పనిసరిగా పర్యవేక్షణ ఉంచాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద ఎంపికైన అన్ని పాఠశాలల్లో పనులు వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు, ఇంజనీరింగ్ అధికారులను అదేశించారు.

**విద్యుత్**

జిల్లాలో పెండింగ్ లో ఉన్న సబ్ స్టేషనలపై విద్యుత్ అధికారులతో మంత్రి ఆరా తీశారు. 201718 లో శాంక్షన్స్ పూర్తి అయి నేటికీ ప్రారంభనికి నోచుకోకపోవడానికి గల కారణాలపై అధికారులను ప్రశ్నించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ (రైట్ అఫ్ ఏ) అభ్యంతరాల కారణంగా పనులు ఆలస్యం అవుతున్నాయని చెప్పారు. గృహజ్యోతి కింద జిల్లాలో కేవలం 63 వేల మందికి మాత్రమే లబ్ది జరిగిందని, మిగతా వారి పరిస్థితి ఏంటని మంత్రి ప్రశ్నించారు.

**వైద్యాధికారులు నిర్లక్ష్యాన్ని వీడాలి: మేఘా రెడ్డి**

ఆస్పత్రులకు అత్యవసర సేవల కోసం వచ్చే బాధితులకు రిఫర్ చేసే సంస్కృతికి వైద్యాధికారులు స్వస్తి పలకాలని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు. అత్యవసరంగా ఆస్పత్రులకు వచ్చే వారికి వేగంగా చికిత్స అందించాలన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగుల విషయంలో సిబ్బంది ఏ మాత్రం అలసత్వం ప్రదర్శించడానికి వీళ్లేదని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసూతి, శిశు మరణాలపై ఎమ్మెల్యే ఆరా తీశారు.

**నీటి పారుదల**

జిల్లాలోని రైతులకు సాగునీరు ఇవ్వడానికి అధికారులు తమకు ఉన్న పూర్తి అధికారాలను ఉపయోగించుకోవాలని మంత్రి చెప్పారు. కాలువల్లో జమ్ము ఉండడానికి వీళ్లేదని, వెంటనే డీ సెల్టింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 70 మినీ లిఫ్ట్ లలో మోటార్లు పని చేయడం లేదని దృష్టికి వచ్చిందని వాటిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అధికారులతో శాఖల వారీగా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టిన బండి రమేష్

- **సమస్యాత్మక ప్రాంతాల్లో పర్యటన**

**విశాలభారతి,కూకట్ పల్లి :**కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ నియోజకవర్గ పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్లో శనివారం స్థానిక నాయకులతో కలిసి విస్తృతంగా పరిశీలించారు. స్థానిక ప్రజలను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు,వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులతో అప్పటికప్పుడే ఫోన్లో మాట్లాడారు. డివిజన్ పరిధిలోని జెఎన్ఎన్యుఆర్ఎమ్ గృహాలను, పక్కనే ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను రమేష్ పరిశీలించారు.ఇక్కడ కనీస సౌకర్యాలు లేకపోవడం, పరిసరాలన్నీ అపరిశుభ్రంగా ఉండడంతో అసహనం వ్యక్తం చేశారు.మరో వైపు సరైన రహదారి,విద్యుత్,తాగునీరు లేకపోవడం,అపార్ట్మెంట్లో లిఫ్టు ఏర్పాటు చేయకపోవడం వంటి సమస్యలను రమేష్ దృష్టికి తీసుకొచ్చారు. అన్ని మరమ్మత్తులు పూర్తిచేసి, సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన రమేష్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, అసలైన లబ్ధిదారుల ఎంపిక అనంతరం కేటాయింపులు చేయనున్నట్టు పేర్కొన్నారు. అనంతరం కెపిహెచ్బి కాలనీ మూడో ఫేస్ లో ఉన్న బతుకమ్మ కుంట పార్కును పరిశీలించారు. పార్కు స్థలంలో అక్రమంగా గుడిసెలు వేసుకొని నివాసముంటున్న కొందరు వ్యక్తుల పై స్థానికులు ఫిర్యాదు చేయగా డిప్యూటీ కమిషనర్ రమేష్ తో ఫోన్లో మాట్లాడి వెంటనే వాటిని తొలగించాల్సిందిగా ఆదేశించారు. పార్క్ లోని చెట్లను కొట్టి మూడు నెలలు అయినా వాటిని తొలగించ లేదంటూ స్థానికులు చెప్పడంతో బండి రమేష్ మున్సిపల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతోపాటు పక్కనే ఉన్న మరో రెండు పార్కులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు,అక్కడ నెలకొన్న సమస్యలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ ఏ బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి,వేణు, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్,పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్,సతీష్ గౌడ్, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, రాఘవేంద్ర అరవింద్ రెడ్డి, శివచౌదరి, చున్ను పాషా తదితరులు పాల్గొన్నారు.



# వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ప్రతిష్టించాలి

- **మున్సిపల్ చైర్మన్ కు వినతి**

**వనపర్తి విశాల భారతి :** పాత మున్సిపల్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి విగ్రహాన్ని వివేకానంద చౌరస్తాలో ఏర్పాటు చేయాలని కోరుతూ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో నాయకులు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించిన త్వరగా మున్సిపల్ లో కౌన్సిల్లో తీర్మానం చేస్తాను చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, సింగుటం నాయుడు మాట్లాడుతూ గతంలో వాల్మీకి మహర్షి విగ్రహాన్ని కేడిఆర్ నగర్ లోని ఏనుగులబొంద పార్కులో ఏర్పాటు చేసుకుంటే అప్పటి మంత్రి నిరంజన్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తూ పోలీస్ బలగంతో విగ్రహాన్ని తొలగించి మున్సిపాలిటీ కార్యాలయంలో పడవేసినారు. అహంకార పూరిత వ్యవహారాలకు పూనుకొని బీసీ సామాజిక వర్గాలను అణిచివేయాలని కుట్ర కుతంత్రాలతో నియంతల వ్యవహరించిన నిరంజన్ రెడ్డికి మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బీసీల ఆగ్రహానికి గుర్రై గుణపాఠం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం జిల్లా నాయకులు గొంది నాగార్జున, మండ్ల రాఘవేంద్ర, ఎద్దుల రవి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాలు అందరికీ స్ఫూర్తి కావాలి



**వనపర్తి విశాల భారతి:** రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ స్ఫూర్తిని పొందాలని రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం పెబ్బేరు మండలం సుగూరు గ్రామంలో డా. బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయ సాధన కోసం స్ఫూర్తి పొందాలని ప్రజలను సూచించారు. పేదవారు సైతం ప్రైవేట్ స్కూల్ లో పిల్లలను చదివించి లక్షల రూపాయలు దారపోస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. అదే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఉపాధ్యాయులు ఉంటారన్నారు. తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ.. భావి తరాలకు ఎంకావాలో అవసరాలు ఉంటాయి అనేది అంబేద్కర్ ఆ రోజుల్లోనే తెలుసుకొని దానికి అనుగుణంగా రాజ్యాంగం రాశారని కొనియాడారు. సుగురు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు, నల్లవాగు చెరువు కట్ట పనులు, ఇతర సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు జాతీయ రహదారి 44 నుండి వెంకటాపూర్ వెళ్ళే రహదారి వయా బునియాదిపూర్ హైలెవల్ వంతెనను తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సం గంగ్వార్ ఇతర ప్రజాప్రినిధులతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. అంతకుముందు పెబ్బేరు మండల అభివృద్ధి కార్యాలయంలో 40 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, శాదిముబారక్ చెక్కులను అందజేసారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఎంపిపి శైలజ, జడ్పీటీసీ పద్మా వెంకటేష్, ఎంపిపి భర్త కురుమూర్తి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీలో గర్భిణికి శ్రీమంతం

**వనపర్తి, విశాల భారతి**: అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారుకు పోషక ఆహారం అందించడంతోపాటు, పిల్లల్లో జ్ఞాన శక్తిని పెంచేందుకు , గర్భిణీలు , బాలింతలు ఎలా మెలగాలి, ఎలాంటి ఆహారాన్ని తీసుకుంటే ఇమ్యూనిటీ వంటి ప్రయోజనాలు కలుగుతాయని గాంధీనగర్ అంగన్వాడి టీచర్ జ్యోతి గర్భిణీలకు బాలింతలకు సూచించారు. శనివారం గర్భిణీలకు, బాలింతలకు ఎన్ డి డి ప్రోగ్రాం ఆధ్వర్యంలో టీకాలు వేశారు. అనంతరం ఓ గర్భిణికి ఆశలు, ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్ సమన్వయంతో శ్రీమంతం చేశారు. ఈ వేడుకలో ఏఎన్ఎం సుమిత్ర, ఆశా వర్కర్లు సునీత, చిట్టెమ్మ, వసంత, శివమ్మ, పలువురు పాల్గొన్నారు.




# సీఎం, మంత్రి పొన్నం చిత్రపటాలకు పాలభిషేకం..

**చిగురుమామిడి, విశాల భారతి:**మండలంలోని చిన్న ముల్కనూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రుణమాఫీ అమలు చేస్తున్నందుకుగాను సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పూదరి వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతుల 2లక్షల రూపాయల రుణాలను ఏక కాలంలో మాఫీ చేసేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజ్జల రాములు,సాంబారి బాబు, ఇరుకుల ఆనందం,ముప్పిడి దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి సరఫరాలో కలుషిత నీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి

- **కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

**కూకట్ పల్లి, విశాలభారతి :**కూకట్ పల్లి సర్కిల్ మూసాపేట ఫతేనగర్ డివిజన్ పరిధిలోని నేతాజీ కాలనీ జాన్సన్ గ్రామర్ స్కూల్ వీధిలో గత వారం రోజులుగా తాగునీటిలో కలుషిత జలాలు సరఫరా అవుతున్నాయని స్థానికు మహిళలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ జలమండలి మేనేజర్ అనిల్ కుమార్ తో కలిసి ఆయా ప్రాంతంలో కలుషిత నీటి సరఫరాను పరిశీలించారు. డివిజన్ లోని నేతాజీ కాలనీలోని సమీప స్థానిక ప్రజలకు కలుషిత నీటి సరఫరా వల్ల పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఈ మేరకు ఆయా పరిసర ప్రాంత వాసులను అడిగి తెలుసుకోగా గత వారం రోజులుగా తాగునీటిలో కలుషిత నీరు వస్తుందని, దీంతో అలుషితనీటికి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక మహిళలు కోరారు. అందుకు నాలుగైదు రోజుల వ్యవధిలో సమస్యను పరిష్కరిస్తామని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేతాజీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకట రాంనర్సయ్య, స్వామి, శేఖర్ గట్ల, సురేందర్ నాయుడు, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.



# అనుమానాస్పద స్థితిలో మరణించిన గిరీష్ మృతిపై సమగ్ర విచారణ జరపాలి

- **నారాయణ కళాశాలపై చర్యలు తీసుకోవాలి**
- **ఏబీవీపి నేతల డిమాండ్**

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి :**గత రెండు రోజుల క్రితం అనుమానాస్పద స్థితిలో మరణించిన కోహెడ నారాయణ కళాశాల విద్యార్థి గిరీష్ మృతిపై సమగ్ర విచారణ జరపాలనీ రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డిని కలిసి ఏబీవీపి నేతల వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపి నేతలు మాట్లాడుతూ విద్యార్థుల మరణాలకు ప్రేరేపిస్తున్న కార్పొరేట్ కళాశాలలను సీజ్ చేయాలనీ డిమాండ్ చేశారు. తక్షణమే నారాయణ కళాశాల యజమాన్యాన్ని అరెస్ట్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. కళాశాల విద్యార్థులకు ధైర్యాన్ని నింపాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఏబీవీపీ నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గ్రేటర్ హైదరాబాద్ సిటి సెక్రటరీ శ్రీకాంత్ ,స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అక్యారి మహేష్ ,విభాగ్ కన్వీనర్ శ్యామ్ కిరణ్ ,జిల్లా కన్వీనర్ హనుమాన్ చారి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అన్వేష్, నాయకులు సాయి,తేజ రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



# కమ్యూనిటీ హాలు పనులను పరిశీలించిన కార్పొరేటర్

**నాచారం,విశాలభారతి:** ఓల్డ్ మల్లాపూర్ లోని కమ్యూనిటీ హాలు కౌండిన్య భవనం మొదటి అంతస్తులో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. అదే విధంగా కౌండిన్య సంఘము వారు భవనంలో మరిన్ని మౌలిక సదుపాయాలు, కిటికీలు, ఫ్లోరింగ్ పనులు, వాచ్ మాన్ రూమ్ తదితర పెండింగ్ పనులను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు.కార్పొరేటర్ స్పందిస్తూ వెంటనే ఇట్టి పనులకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు .ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ భిక్షపతి, స్థానికులు దంతురి రాజు గౌడ్, మెరుపుల బాలరాజు గౌడ్, కోయిగూర బాలరాజు గౌడ్, కప్పరా సాయి, రాంపల్లి సాయి గౌడ్, రాజేష్, సాయి, రఘు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

విశాలభారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily
ఆదివారం,
23.06.2024
హైదరాబాద్


# 'దేవర'లో ఎగ్జయిటింగ్ వర్కింగ్ ఎక్స్‌పీరియెన్స్ : కొరియోగ్రాఫర్ బాస్కో మార్టిస్



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'దేవర'. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ డైరెక్షన్‌లో ఈ మూవీ అత్యద్భుతంగా, శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ సినిమాలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ కీలక పాత్రను పోషిస్తున్నారు. 'దేవర'లో ప్రముఖ బాలీవుడ్ కొరియోగ్రాఫర్ బోస్కో మార్టిస్ కొరియోగ్రఫీ చేయనున్న కొత్త పాట చిత్రీకరణ కోసం టీమ్ థాయిలాండ్ వెళ్లింది. పఠాన్, వార్, ఫైటర్ వంటి చిత్రాల్లో అద్భుతమైన స్టెప్స్‌ను కంపోజ్ చేసిన కొరియోగ్రాఫర్‌గా బాస్కో మార్టిస్‌కు మంచి క్రేజ్ ఉంది. ఇప్పుడు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ దేవర చిత్రానికి పని చేస్తుండటంపై బాస్కో ఎగ్జయిట్ అయ్యారు. ఆయన తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఫొటోను షేర్ చేయటం ద్వారా తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. బాస్కో షేర్ చేసిన ఆ ఫొటోలో ఫ్రెష్ లుక్‌తో ఉన్న ఎన్టీఆర్‌ను చూడొచ్చు. ఎన్టీఆర్ అసాధారణ ప్రతిభను బాస్కో కొనియాడారు. అలాగే బిహైండ్ సీన్స్‌కు సంబంధించిన గ్లింప్స్ అందరిలోనూ అంచనాలను మరింతగా పెంచాయి. ఎన్టీఆర్ ఎంత గొప్ప డాన్సరో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అలాంటి స్టార్‌కు బాస్కో మార్టిస్ నృత్యరీతులను కంపోజ్ చేయటమనేది అందరిలోనూ ఉత్సాహాన్ని నింపుతోంది. ఇటీవల 'ఫియర్ సాంగ్'ను రిలీజ్ చేయటం ద్వారా ఫిల్మ్ మేకర్స్ 'దేవర' మ్యూజికల్ ప్రమోషన్స్‌ను స్టార్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ పాట అన్నీ మాధ్యమాల్లో గ్లోబల్ రేంజ్ సెన్సేషన్‌ను క్రియేట్ చేసింది. అమేజింగ్ సినిమాటిక్ ఎక్స్ హై యాక్షన్ థ్రిల్లర్‌ను రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. మొదటి భాగం 'దేవర: పార్ట్ 1'ను తెలుగు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో సెప్టెంబర్ 27న విడుదల చేస్తున్నారు.

# 'తండేల్' వైజాగ్, శ్రీకాకుళం షెడ్యూల్ పూర్తి

యువ సామ్రాట్ నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా చందూ మొండేటి దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్ఠాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ "తండేల్" వైజాగ్, శ్రీకాకుళం షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది. నిజ జీవిత సంఘటనల నుంచి ప్రేరణ పొందిన "తండేల్" మునుపెన్నడూ చూడని లవ్ స్టొరీ. మ్యాసీవ్ బడ్జెట్‌తో గ్రాండ్ స్కేల్ లో రూపొందుతున్న ఈ మూవీ ఇండస్ట్రీలో న్యూ టెక్నికల్ బెంచ్‌మార్క్‌లను సెట్ చేయనుంది. మేకర్స్ వైజాగ్, శ్రీకాకుళంలోని సహజమైన, అందమైన లోకేషన్స్ ని ఎంచుకున్నారు, నెరేటివ్ కి రియలిజంను జోడించడానికి లోకల్ కమ్యునిటీస్ ని విస్తృతంగా ఇన్వాల్ చేశారు. నాగ చైతన్య, సాయి పల్లవి తో పాటు ఇతర కీలక నటీనటులు పాల్గొన్న ఇటీవలే ముగిసిన షెడ్యూల్ ఈ చిత్రానికి కీలకమైనది. ఇందులో చాలా ముఖ్యమైన సన్నివేశాలు చిత్రీకరించారు. నాగ చైతన్య, సాయి పల్లవి ఇద్దరూ తమ కెరీర్‌లో మోస్ట్ ఛాలెంజింగ్ క్యారెక్టర్స్ చేస్తున్నారు. ఇందులో డి-గ్లామరస్ అవతార్‌లలో కనిపిస్తారు.



# ఆండ్రియో సూపర్ హాట్ షో!

ఆండ్రియో జర్మేనియా టెంప్టింగ్ సెగలు గురించి చెప్పాల్సిన పనిలేదు. హాట్ ఫోటోలతో కాకలు రేపి కవ్విస్తుంది. ఆండ్రియో జర్మేనియా టెంప్టింగ్ సెగలు గురించి చెప్పాల్సిన పనిలేదు. హాట్ ఫోటోలతో కాకలు రేపి కవ్విస్తుంది. ఈ మల్టీ ట్యాలెంటెడ్ గాళ్ల్ చెన్నై సోయగాలందరికంటా యమా స్పీడ్. తనకంటూ ప్రత్యేకమైన ఐడెంటీటినే క్రియేట్ చేసుకుంది. తన మార్క్ ఎలివేషన్స్ తో మతులు చెడగొడుతుంది. బికినీ అయినా టూపీసులైనా..బీచ్ అయినా...పూల్ సైడ్ అయినా మంటలు పుట్టించాల్సిందే. తాజాగా అమ్మడు నిప్పలు కుంపటిలో సూపర్ హాట్ థై షో ట్రీట్ షురూ చేసింది. ఇదిగో ఇక్కడిలా ఓవైపు తీవ్రమైన ఎండ దంచి కొడుతుంది. కింద బండరాయి మీద కూర్చుని నవ్వుతూ ఫోజులిచ్చింది. అమ్మడు జీన్స్ దుస్తుల్లో మరింత అందంగా కనిపిస్తుంది. వేడిమిని తట్టుకునేలా కళ్లకు సన్ గ్లాసెస్ ధరించింది. వెనుక వైపుగా చూసి నవ్వుతూ కెమెరాకి ఫోజులిచ్చింది. ఇదంతా ఒక వైపు..మరోవైపు తనలో సిసలైన వేడిని సైతం అంతే అందంగా ప్రాజెక్ట్ చేసింది. హిప్ నుంచి కాలి పాదం వరకూ స్కిన్ షోని ఓ రేంజ్ లో హైలైట్ చేసింది. అందులోనూ మండే వేడికి ఆ థైస్ కి సురుక్కుమన్నాదా? లేదా? అన్నది తెలియదు గానీ...ఆండ్రియో లోని థై బ్యూటీకి కుర్రాళ్ల గుండె మాత్రం జివ్వుమంది. అమ్మడు వెకేషన్ లో భాగంగా ఇలా జంగిల్ అద్వాల్ని ఆస్వాదిస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. ఆండ్రియో థై షో ట్రీట్ నెట్టింట చర్చకు దారి తీసింది. ఎవరి స్టైల్లో వారు కామెంట్లు గుప్పిస్తున్నారు. ఒక కోలీవుడ్ లో ఆండ్రియో జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎంత మంది భామలొచ్చినా పోటీతో సంబంధం లేకుండా కొత్త అవకాశాలు ఉండనే ఉంటున్నాయి. ఆ రకంగా అమ్మడు ఓ బ్రాండ్ గా ముద్ర వేసుకుంది. తన కోసమంటూ కొన్ని పాత్రల్ని దర్శకులే క్రియేట్ చేసేలా ఐడెంటిటీ వేసేసింది. ఈ మధ్య మళ్లీ లైవ్ పెర్ఫార్మెన్స్ లు కూడా మొదలు పెట్టింది. వాటి ద్వారానూ బాగానే సంపాదిస్తుంది.





# 'జయహో రామానుజ' లిరికల్ సాంగ్స్

లయన్ డా. సాయి వెంకట్ నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా 'జయహో రామానుజ'. ఈ చిత్రాన్ని సుదర్శనం ప్రొడక్షన్స్ లో సాయిప్రసన్న, ప్రవళ్లిక నిర్మిస్తున్నారు. అమెరికా నటి జో శర్మ హీరోయిన్ గా నటిస్తుండగా..సుమన్, ప్రవళ్లిక ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. రెండు భాగాలుగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ సినిమా ఫస్ట్ పార్ట్ జూలై 12న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, సంస్కృత భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇటీవల 'జయహో రామానుజ' సినిమా పాటలను తిలకించిన తెలంగాణ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనరసింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లయన్ సాయి వెంకట్ కు అభినందనలు అందజేశారు. పాటలు బాగున్నాయంటూ వారు ప్రశంసించారు. ఈ నేపథ్యంలో ఈ రోజు 'జయహో రామానుజ' లిరికల్ సాంగ్స్ విడుదల కార్యక్రమాన్ని హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత ప్రవళ్లిక మాట్లాడుతూ - 'జయహో రామానుజ' సినిమా పాటలన్నీ మీకు నచ్చాయని నమ్ముతున్నాం. నాన్న సినిమా కోసం ఎంత శ్రమించారో ఈ పాటలు అందంగా తీసుకొచ్చేందుకు అంతే జాగ్రత్తలు తీసుకున్నారు. 'జయహో రామానుజ' సినిమా నాన్నగారికి ఒక కల. ఈ సినిమా చిత్రీకరణలో పిల్లలుగా మమ్మల్ని కూడా భాగస్వాములను చేశారు. భారీ స్థాయిలో అత్యున్నత సాంకేతిక విలువలతో ఈ సినిమాను నిర్మించాం. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా 'జయహో రామానుజ' సినిమా ఉంటుంది.




# సన్నీ డియోల్, గోపీచంద్ మలినేని #SDGM షూటింగ్ ప్రారంభం

యాక్షన్ సూపర్‌స్టార్ సన్నీ డియోల్, డైనమిక్ మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని మోస్ట్ అవైటెడ్ యాక్షన్ ఎక్స్‌ట్రావాగాంజా #SDGM ఇటీవలే గ్రాండ్‌గా లాంచ్ అయింది, ఈరోజు అఫీషియల్ గా షూటింగ్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. కంట్రీస్ బిగ్గెస్ట్ యాక్షన్ ఫిల్మ్ గా రూపొందుతున్న #SDGM ఇండియన్ సినిమాలో యాక్షన్ స్టయిల్ ని రీడిఫైన్ చేయడానికి సిద్ధంగా ఉంది. మూవీ నెరేటివ్ లో కీలకంగా వుండే కొన్ని సన్నివేశాలను షూట్ చేయడం ద్వారా మూవీ యూనిట్ మొదటి షెడ్యూల్‌ను ప్రారంభించింది. ఈ సన్నివేశాలు, పక్కాగా ప్లాన్ చేసి, ఎగ్జిక్యూట్ చేసి, ప్రేక్షకులు ఆశించే హైఆక్టేన్ యాక్షన్, గ్రిప్పింగ్ డ్రామాని ప్రజెంట్ చేస్తూ సినిమాకి టోన్ సెట్ చేస్తాయి. సన్నీ డియోల్ తన పవర్ ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ తో ఆదరగొట్టడంలో పాపులర్. బలమైన భావోద్వేగ కథనాలతో ఇంటెన్స్ యాక్షన్‌ను అద్భుతంగా బ్లెండ్ చేయగల డైరెక్టర్ గోపీచంద్ మలినేనితో జట్టుకట్టారు. ఈ కొలాబరేషన్ దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని అందించబోతోంది. జాడ్రాపింగ్‌గా కొరియోగ్రఫీ చేసిన స్టంట్స్‌తో ఈ మూవీ జానర్‌లో న్యూ స్టాండర్డ్స్ సెట్ చేయడానికి సిద్ధంగా ఉంది. లార్జర్ దెన్ లైఫ్ గా డిజైన్ చేసిన యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులకు మొదటి నుండి చివరి వరకు సీట్ ఎడ్జ్ ఎక్స్ పీరియన్స్ అందించనున్నాయి.

# బ్యూటీఫుల్ రాయ్

రెండు దశాబ్దాల క్రితం టాలీవుడ్ లో కాంచనమాల కేబుల్ టీవీ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ రాయ్ లక్ష్మి. ఈ అమ్మడు కేవలం తెలుగు లో మాత్రమే కాకుండా సౌత్ లో అన్ని భాషల్లో మరియు బాలీవుడ్ లో సినిమాలు చేయడం ద్వారా పాన్ ఇండియా అందాల బ్యూటీ అనే పేరును సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. ఈ మధ్య కాలంలో శృంగార ప్రధాన పాత్రలను పోషిస్తున్న ఈ అమ్మడు నెట్టింట తన అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తుంది. బికినీ అందాలతో పాటు స్కిన్ షో అందాల ఫోటోలను షేర్ చేయడం జరిగింది. ఇప్పుడు మరోసారి అందాల ఫోటోలను రాయ్ లక్ష్మి షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టి 20 ఏళ్లు అవుతున్నా కూడా ఈ అమ్మడి అందం పాతిక ఏళ్ల పరువాల పడుచు అమ్మాయి అన్నట్లుగా ఉన్నాయంటూ ఫ్యాన్స్ మరియు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. తాజా ఫోటో షూట్ లో ముద్దుగుమ్మ రాయ్ లక్ష్మి మరోసారి తన అందాల విందు చేసింది. ఈసారి క్లీవేజ్ షో తో అదరగొట్టింది. సైడ్ యాంగిల్ పిక్స్ తో కవ్వించిన రాయ్ లక్ష్మి మరోసారి నెట్టింట వైరల్ అయ్యే విధంగా ఈ ఫోటోలు ఉన్నాయంటూ నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరో పదేళ్ల వరకు కూడా రాయ్ లక్ష్మి ఇలా నటిగా బిజీగా ఉండటం ఖాయం. ఈ మధ్య కాలంలో సినిమాలతో పాటు వెబ్ సిరీస్ ల్లో కూడా ఈ అమ్మడు నటిస్తున్నట్టు సమాచారం అందుతోంది ఇక బుల్లి తెరపై కూడా అప్పుడప్పుడు కనిపించడం ద్వారా అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పిస్తూ ఉంటుంది. ముందు ముందు ఈ అమ్మడి నుంచి మరిన్ని మంచి సినిమాలు వస్తాయని ఆమె ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.